epaper. aksharakalam. com


# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 47 | 28-04-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణం

## ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా

## హాజరైన సిఎం రేవంత్ తదిరులు



ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని వ్యాఖ్యానించారు.



వార్త 2లో



## చర్చలకు పాక్ సరైన మధ్యవర్తి కాదు

అమెరికా–ఇరాన్ మలివిడత చర్చలపై అనిశ్చితి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మధ్యవర్తిగా పాకిస్థాన్ తటస్థ వైఖరితో సమర్థవంతంగా వ్యవహరించగలదా అని టెహ్రాన్ అధికారిక వర్గాల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇరాన్ పార్లమెంట్‌లో ఆ దేశ ఎంపీ, జాతీయ భద్రత విదేశాంగ విధాన కమిషన్ అధికార ప్రతినిధి అయిన ఇబ్రహీం రెజాయీ మాట్లాడుతూ.. పాక్ సరైన మధ్యవర్తి కాదనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇస్లామాబాద్‌లో దౌత్యానికి అనుకూల పరిస్థితులు లేవని అన్నారు. 2



## కోర్టుపై తనకు నమ్మకం పోయింది

ఢిల్లీ మద్యం విధానం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసును విచారిస్తున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట హాజరుకావడానికి ఆయన నిరాకరించారు. ఈ మేరకు ఆయన న్యాయమూర్తికి ఒక లేఖ రాస్తూ, కోర్టుపై తనకు 'నమ్మకం పోయిందని' సంచలన వ్యాఖ్యలు చేశారు. తన అంతరాత్మ ప్రభోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. 2



## ఫోటో జర్నలిస్ట్ రఘురాయ్ మృతికి మోడీ సంతాపం

ప్రముఖ భారతీయ ఫోటో జర్నలిస్ట్ రఘు రాయ్ మృతికి ప్రధాని మోడీ సంతాపం ప్రకటించారు. ఆదివారం ఆయన కన్నుమూసిన సంగతి తెలిసిందే. 2




## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు

వార్త 2లో

వివరాలు 3లో..



## రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

ధాన్యం కొనే దిక్కు లేకుండా పోయింది

బిజెపి ఎంపి తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం

ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు

బిఆర్ఎస్ ఎంపిలు ఉంటే రణరంగం సృష్టించేవారు

తెలంగాణ భవన్‌లో కెసిఆర్

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారి పోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు.

## ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి రాజముద్ర

### వీరంతా బిజెపిలో చేరినట్లుగా గుర్తించిన చైర్మన్

### రాజ్యసభలో 113 కు చేరిన బిజెపి సంఖ్యాబలం



2



2

## త్యాగాల పునాదులపై ఏర్పడ్డదే బిఆర్ఎస్

## ఊరూరా ఎగిరిన బిఆర్ఎస్ జెండా

హైదరాబాద్, క్షరకలం ప్రతినిధి



తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ జెండా పండుగ వాడవాడలా పందు గలా కొనసాగింది. తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని సాధించి, రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తిచేసుకుని 26 వసంతంలోకి అడుపెట్టింది. తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది. భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ప్లలెలు, పట్నాలు, ఆయా ప్రాంతాల పార్టీల కార్యాలయాల్లో ఘనంగా జరిగాయి.

## పెరిగిన బంగారం ధరలు

ముంబై, క్షరకలం ప్రతినిధి

బంగారం ధరలు మరోమారు పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం హైదరాబాద్ మార్కెట్‌లో సోమవారం ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,54,420 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,550 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,820 వద్ద ట్రేడ్ అవుతోంది.





2

## అలుపెరగని పోరాటంతో లక్ష్యసాధన తెలంగాణ కలను సాకారం చేసిన బిఆర్ఎస్

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్ ప్రమాణం





## ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా

### హాజరైన సిఎం రేవంత్ తదిరులు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, మంత్రి మండలికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానన్నారు. రాజకీయాల్లో, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయి. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగాలి. జూబ్లీహిల్స్‌లో ముస్లింల ఓట్ల కోసమే మంత్రి పదవి ఇచ్చారనేది వాస్తవం కాదు. సీఎం రేవంత్‌రెడ్డి మొదట్నుంచీ మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

# చర్చలకు పాక్ సరైన మధ్యవర్తి కాదు

## పాక్ సమర్థతపై ఇరాన్ అధికారుల్లో అనుమానాలు

**టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా-ఇరాన్ మలివిడత చర్చలపై అనిశ్చితి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మధ్యవర్తిగా పాకిస్థాన్ తటస్థ వైఖరితో సమర్థవంతంగా వ్యవహరించగలదా అని టెహ్రాన్ అధికారిక వర్గాల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇరాన్ పార్లమెంట్‌లో ఆ దేశ ఎంపీ, జాతీయ భద్రత విదేశాంగ విధాన కమిషన్ అధికార ప్రతినిధి అయిన ఇబ్రహీం రెజాయీ మాట్లాడుతూ.. పాక్ సరైన మధ్యవర్తి కాదనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇస్లామాబాద్‌లో దౌత్యానికి అనుకూల పరిస్థితులు లేవని అన్నారు. పొరుగు దేశమైన పాకిస్థాన్ మనకు మంచి మిత్ర దేశం. కానీ అది చర్చలకు సరైన మధ్యవర్తి కాదు. మధ్యవర్తిత్వానికి అవసరమైన విశ్వసనీయత దానికి లేదు. పాక్ అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా ప్రవర్తిస్తుందే కానీ.. ఆ దేశ వైఖరిని సవాలు చేయడానికి సాహసించదు. లెబనాన్ విషయంలో అమెరికా అంగీకరించలేనివిధంగా డిమాండ్లు తెర పైకి తీసుకువచ్చినప్పుడు కూడా పాక్ నేతలు అడ్డు చెప్పలేదు. మధ్యవర్తులు నిష్పక్షపాతంగా ఉండాలి కానీ.. ఒక పక్షం వైపు మొగ్గు చూపకూడదు. ఇప్పటివరకు వారి విధానం చూస్తుంటే చర్చల విషయంలో వారు నిష్పక్షపాతంగా వ్యవహరించగలరా అనే దానిపై సందేహాలు తలెత్తుతున్నాయని ఇబ్రహీం రెజాయీ పార్లమెంట్‌లో పేర్కొన్నారు. అమెరికా-ఇరాన్ ల మధ్య తొలివిడత చర్చలు విఫలమైన తర్వాత మళ్లీ చర్చలు జరపాలని ఇరాన్ ప్రయత్నించినా అది సాధ్యం కాలేదు. శాంతిఒప్పందం కుదిరేవరకు ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనాన్ని ఉపసంహరించుకోబోమని అమెరికా చెబుతుండగా.. దాన్ని తొలగించేవరకూ చర్చలు జరపబోమని ఇరాన్ స్పష్టం చేస్తోంది. కాగా తమ మధ్యవర్తిత్వంలో ఇరువర్గాల మధ్య పరోక్ష చర్చలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని పాక్ అధికారులు పేర్కొన్నారు.

# కోర్టుపై తనకు నమ్మకం పోయింది

## అందుకే మీరు ఉన్నంత వరకు హాజరు కాను

## ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు

## ఈ మేరకు లేఖ విడుదలచేసిన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఢిల్లీ మద్యం విధానం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసును విచారిస్తున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఎదుట హాజరుకావడానికి ఆయన నిరాకరించారు. ఈ మేరకు ఆయన న్యాయమూర్తికి ఒక లేఖ రాస్తూ, కోర్టుపై తనకు 'నమ్మకం పోయిందని' సంచలన వ్యాఖ్యలు చేశారు. తన అంతరాత్మ ప్రభోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. 'న్యాయం జరుగుతుందన్న ఆశలు ఆవిరయ్యాయి. అందుకే మహాత్మా గాంధీ చూపిన సత్యాగ్రహ మార్గంలో నడవాలని నిర్ణయించుకున్నాను. వ్యక్తిగతంగా గానీ, కనీసం నా తరఫు న్యాయవాది ద్వారా గానీ విచారణకు హాజరుకాను' అని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే, చట్టపరంగా తనకు ఉన్న హక్కుల ప్రకారం ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, సోమవారం విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు కావడంతో హైకోర్టు తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు బెంగాల్ ఎన్నికల వేడి, మరోవైపు కేజ్రీవాల్ చుట్టూ తిరుగుతున్న ఈ న్యాయ వివాదాలు దేశ రాజకీయాల్లో వేడిని పెంచుతున్నాయి. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌తో పాటు ఇతర నిందితులను ట్రయల్ కోర్టు గతంలో విడుదల చేసింది. దీనిని సవాలు చేస్తూ సీబీఐ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారిస్తున్నారు. అయితే, ఈమె గతంలో కేజ్రీవాల్ అరెస్టును సమర్థిస్తూ తీర్పునిచ్చారని, అలాగే ఆమె కుటుంబ సభ్యులకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. ఈ కేసు నుంచి ఆమె తప్పుకోవాలని కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. గత ఏప్రిల్ 20 ఈ పిటిషన్‌ను జస్టిస్ స్వర్ణకాంత శర్మ కొట్టివేశారు. 'న్యాయమూర్తుల నిజాయతీని లిటిగెంట్లు విచారించలేరు. కేవలం ఊహల ఆధారంగా రీక్యూసల్ కోరలేరు' అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఒక మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి, స్వయంగా న్యాయమూర్తికి వ్యతిరేకంగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. న్యాయవ్యవస్థపై కేజ్రీవాల్‌కు గౌరవం లేదని బీజేపీ విమర్శిస్తుంటే, తమ నాయకుడికి అన్యాయం జరుగుతోందని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు.

# ఫోటో జర్నలిస్ట్ రఘురాయ్ మృతికి మోడీ సంతాపం

## క్రియేటివ్ దిగ్గజంగా గుర్తుండిపోతారని కితాబు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ప్రముఖ భారతీయ ఫోటో జర్నలిస్ట్ రఘు రాయ్ మృతికి ప్రధాని మోడీ సంతాపం ప్రకటించారు. ఆదివారం ఆయన కన్నుమూసిన సంగతి తెలిసిందే. క్యాన్సర్ మహమ్మారితో పాటు వృద్ధాప్య సంబంధిత సమస్యల కారణంగా 83 ఏళ్ల వయసులో ఆయన ప్రాణాలు కోల్పోయారు. రఘు రాయ్ మరణంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. సోమవారం ఎక్స్ వేదికగా ఆయనకు నివాళులర్పించారు. రఘు రాయ్ భారతదేశ జీవనశైలిని తన కెమెరా ద్వారా అద్భుతంగా బంధించిన క్రియేటివ్ దిగ్గజంగా గుర్తుండిపోతారని ప్రధాని పేర్కొన్నారు. మోదీ తన పోస్టులో.. పేర్కొన్నరు. రఘు రాయ్ ఫొటోగ్రఫీలో అసాధారణమైన సున్నితత్వం, వైవిధ్యం ఉండేవి. ఆయన ఫొటోగ్రఫీ భారతదేశంలోని వివిధ జీవన పార్శ్వాలను ప్రజలకు చేరువ చేసింది. రఘు రాయ్ మరణం ఫొటోగ్రఫీ, సాంస్కృతిక ప్రపంచానికి తీరని లోటు. ఈ విషాదకర సమయంలో నా ఆలోచనలు ఆయన కుటుంబసభ్యులు, అభిమానులు, ఫొటోగ్రఫీ రంగానికి చెందిన వారితో ఉన్నాయి. ఓం శాంతి' అని రాసుకొచ్చారు. రఘు రాయ్ 1942లో పంజాబ్‌లోని ఝంగ్‌లో జన్మించారు. సివిల్ ఇంజినీరింగ్ చేసిన ఆయన 23 ఏళ్ల వయసులోనే ఫొటోగ్రఫీ వైపు వచ్చారు. 'ద స్టేట్స్‌మన్' వార్తా పత్రికలో ఫొటోగ్రాఫర్‌గా చేరారు. దాదాపు 60 ఏళ్ల పాటు ఫొటోగ్రాఫర్‌గా కొనసాగారు. ఎన్నో అద్భుతమైన చిత్రాలను ఆయన తీశారు. దేశంలో చోటుచేసుకున్న ఎన్నో ముఖ్య ఘట్టాలను, విషాదాలను తన కెమెరాతో బంధించారు. దలైలామా, మదర్ థెరీసా, సత్యజిత్ రే, హరి ప్రసాద్ చౌరాసియా, బిస్మిల్లా ఖాన్ వంటి ప్రముఖుల జీవితాల్లోని అరుదైన కోణాలను కెమెరాతో స్పృశించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదింపు

## రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు

**హైదరాబాద్,**

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం రెండో టెర్మినల్‌కు సోమవారం బాంబు బెదిరింపు వచ్చింది. సమాచారం అందిన వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు టెర్మినల్ అంతటా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ తనిఖీల తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో ఇది ఫేక్ ఈ -మెయిల్ అని నిర్ధారించారు. బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టారు. మెయిల్ సోర్స్, ఐపీ అడ్రస్ తదితర వివరాలను ట్రాక్ చేసే పనిలో ఉన్నారు. తనిఖీల సమయంలో కాసేపు విమానాశ్రయంలో భద్రతా జాగ్రత్తలు చేపట్టినప్పటికీ, సాధారణ విమాన సేవలకు పెద్ద అంతరాయం కలగలేదని అధికారులు తెలిపారు. ఇది ఫేక్ ఈ -మెయిల్ అని తేలడంతో విమానాశ్రయ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# వాహనాల కోసం టెండర్ల ఆహ్వానం

**అక్షరకలం నల్గొండ**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ హబ్‌కు రక్త నమూనాలను చేరవేసేందుకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు. ?జిల్లాలోని అన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి శాంపిల్స్ సేకరించడానికి నిర్ణయించిన 7 రూట్లలో నడపడానికి టాక్సీ ప్లేట్ వాహనాలు కలిగిన ఏజెన్సీల నుండి ఈ దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం సూచించిన గైడ్‌లైన్స్ ప్రకారం అర్హత గల ఏజెన్సీలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టెండర్ కు సంబంధించిన పూర్తి వివరాలు, మార్గదర్శకాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించవచ్చు. నేటి నుండి మే 2 సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడతాయని స్పష్టం చేశారు.

# బెంగాల్ ప్రచారం ముగించిన ప్రధాని

## 29న రెండో విడత ఎన్నికలు

## బిజెపి అధికారంలోకి వస్తున్న మోడీ

## మళ్లీ సిఎం ప్రమాణానానికి వస్తానంటూ వెల్లడి

**కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి**

బెంగాల్‌లో ఎన్నికల ప్రచారం ముగిసింది. 29న రెండోవిడత ఎన్నికలు జరగనున్నాయి. దీంతో 27న సాయంత్రం ప్రచారం ముగిసింది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. ఈ క్రమంలో ప్రధాని మోడీ ప్రచారం ముగిసంది. భాజపా అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో నేడు చివరి ర్యాలీలో పాల్గొన్నానని.. మళ్లీ బెంగాల్‌లో భాజపా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రానికి తిరిగి వస్తానని ఆశిస్తున్నట్లు తెలిపారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామన్నారు. అదే ఉత్సాహంతో నేడు తాను వెళ్తున్నట్లు పేర్కొన్నారు. తాను హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల దూరం వరకు ఇరువైపులా ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు. తనను ఆశీర్వదించడానికి వేలాదిమంది ప్రజలు వస్తారని ఊహించలేదని సంతోషం వ్యక్తంచేశారు. బెంగాల్‌లోని బారక్‌పుర్‌లో నిర్వహించిన ప్రచారంలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోకి ప్రవేశించి.. భాజపాలో చేరిన తర్వాత ఓ కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా చేశానని ప్రధాని వెల్లడించారు. ఎన్నికల బాధ్యతలు స్వీకరించడం కూడా ఇందులో భాగమేనని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఓ కుటుంబం అంటూ ఏదీ లేదని.. దేశ ప్రజలే తన కుటుంబమని పేర్కొన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని..ఈ రోడ్‌షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు. వారు అధికారంలోకి రావడానికి కారణమైన 'మా-మాటి-మనుష్' నినాదాన్నే టీఎంసీ నేతలు విడిచిపెట్టారని ప్రధాని ఆరోపించారు. ఎన్నికల ప్రచార సమయంలో వారు ఒక్కసారి కూడా ఈ నినాదాన్ని ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఆ పార్టీ నేతలు రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి ధూషణలు, బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీఎంసీ పాలనలో మహిళలపై మునుపెన్నడూ లేని స్థాయిలో దాడులు జరుగుతున్నాయని, నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు.

# ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి రాజముద్ర

## వీరంతా బిజెపిలో చేరినట్లుగా గుర్తించిన ఛైర్మన్

## రాజ్యసభలో 113 కు చేరిన బిజెపి సంఖ్యాబలం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలో విలీనమవ్వడానికి రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో రాజ్యసభలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఈ విలీనంతో బీజేపీ సంఖ్యాబలం 113కి పెరిగింది. ఆప్ సభ్యుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఆప్ నుంచి రాఘవ్ చద్దా, సాందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలివాల్ సహా ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలోకి ఫిరాయించారు. వీరి విలీనానికి రాజ్యసభ ఛైర్మన్ ఆమోదం తెలపడంతో వారంతా బీజేపీ సభ్యులయ్యారు. విలీనం తర్వాత తమను బీజేపీ ఎంపీలుగానే పరిగణించాలని కోరుతూ ఈ ఏడుగురూ రాజ్యసభ ఛైర్మన్‌కు వినతి పత్రం సమర్పించారు. దానికి తాజాగా ఆమోదం లభించింది. కాగా, తమ పార్టీ నుంచి బీజేపీలోకి ఫిరాయించిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలను సస్పెండ్ చేయాలని కోరుతూ ఆప్ ఆదివారం రాజ్యసభ ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించింది. కేంద్ర సంస్థలను ఉపయోగించి తమ నాయకులను ఒత్తిడి చేసి బీజేపీలోకి చేర్చుకున్నారని ఆరోపించింది. ఈ అంశంపై చట్టపరమైన పోరాటం కూడా కొనసాగుతుందని తెలిపింది. ఆ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు ఇటీవల బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే ఆ విలీన ప్రక్రియను సోమవారం రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదించారు. దీంతో రాజ్యసభ వెబ్‌సైట్ ప్రకారం.. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీల సంఖ్య 10 నుంచి మూడుకు పడిపోయింది. ఇక బీజేపీ సంఖ్య 106 నుంచి 113కు చేరింది. ఇక రాజ్యసభలో ఎన్డీఏ బలం ఇప్పుడు 141 నుంచి 148కి పెరిగింది. దీంతో రాజ్యసభలో మెజారిటీ మార్క్ అయిన 123 సంఖ్యకు బీజేపీ చేరువ అవుతున్నట్లు తెలుస్తోంది. బీజేపీలో చేరినట్లు ఆమ్ ఆద్మీ పార్టీలు సమర్పించిన విలీన లేఖపై రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్ న్యాయపరమైన అభిప్రాయాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏడుగురు ఆప్ ఎంపీలు ఆ లేఖపై సంతకం చేశారు. అయితే ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీల సంఖ్యలో 2/3 మెజారిటీ ఉన్నది. దీంతో ఎంపీల విలీన ప్రక్రియకు దాదాపు క్లియరెన్స్ వచ్చేసింది. రాఘవ్ చద్దా, సందీప్ పాతక్, స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, విక్రమ్‌జీత్ సాహ్నే, అశోక్ మిట్టల్, రాజేందర్ గుప్తాలు బీజేపీలో చేరారు. ఆప్ ఎంపీలు రాసిన లేఖ రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్‌కు తగినట్లు ఉందని రాజ్యసభ్య ఛైర్మన్ భావిస్తున్నట్లు తెలిసింది. ఆ షెడ్యూల్ ప్రకారం 2/3 మెజారిటీ ఉంటే, విలీనాన్ని ఆమోదించవచ్చు. మరోవైపు ఆ ఏడుగురు ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఛైర్మన్‌ను కోరిన విషయం తెలిసిందే.


# త్యాగాల పునాదులపై ఏర్పడ్డదే బిఆర్ఎస్

## 14 ఏళ్ల పోరాటంలో తెలంగాను ఐక్యం చేసిన జెండా

## ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

దశాబ్దాలుగా అన్యాయనికి గురై నెత్తురు మండిన జాతి ఎత్తిన జెండానే గులాబీ జెండా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జై కేసీఆర్, జైతెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..స్వీయ రాజకీయ శక్తిగా ఎదిగనప్పుడే సమస్యలకు చరమగీతం పాడవచ్చన్నారు. కేసీఆర్25 ఏండ్ల క్రితం జలదృశ్యంలో గులాబీ జెండా ఎత్తిపట్టారని గుర్తు చేశారు. 14 ఏండ్ల తన పోరాటంతో తెలంగాణ జాతిని ఐక్యం చేసి సబ్బండ వర్ణాలను ఏకతాటిపైకి తెచ్చి తెలంగాణ కలను సాకారం చేశారన్నాను. అడుగడుగునా పోరాటాలు చేస్తూ ఢిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్ అని కేటీఆర్ అన్నారు. పదేళ్ల పాలనలో మాజీ సీఎం కేసీఆర్.. రాష్టాన్ని అగ్రభాగాన నిలబెట్టారన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన పార్టీ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్, భాజపా పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి.. మళ్లీ బీఆర్ఎస్‌ను పట్టాలెక్కించేందుకు పోరాటం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు పార్టీ పునరంకితం అవుతుందని అన్నారు. సాధించిన తెలంగాణ కోసం అధికారం అప్పగిస్తే



పదేండ్ల కాలంలో బాధ్యతగా పని చేసి అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. కానీ, రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో అరాచక పాలన మొదలైందన్నారు. కాంగ్రెస పాలనకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల తరఫున పోరాడుతున్నది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఏ బాధ్యత అప్పగించినా బీఆర్ఎస్ పార్టీ సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలకు స్వీయ రాజకీయ అస్తిత్వం ఉండాలని ప్రొ. జయశంకర్ అనేవారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్, బీజేపీ నుంచి రక్షించుకునేందుకు ఐక్యంగా పోరాడుదామన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్‌ను సీఎంగా చేసేదాకా దండుగా కదం తొక్కుదామని పిలుపునిచ్చారు.

# అలుపెరగని పోరాటంతో లక్ష్యసాధన

## తెలంగాణ కలను సాకారం చేసిన బిఆర్ఎస్

## పార్టీ ఆవిర్భావం సందర్భంగా కెటిఆర్, హరీష్‌ల ట్వీట్లు

**హైదరాబాద్,**

తెలంగాణ రాజకీయ యవనికపై అలుపెరుగని పోరాట పటిమతో, స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన భారత రాష్ట్ర సమితి నేటితో 25 వసంతాలను పూర్తి చేసుకుని, 26వ ఏట అడుగుపెట్టింది. ఈ మైలురాయిని పురస్కరించుకుని ఆ పార్టీ అగ్రనేతలు, మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదని.. ఓ విప్లవమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేటీఆర్ తన సందేశంలో బీఆర్ఎస్ ప్రస్థానాన్ని ఒక మహోజ్వల విప్లవంగా అభివర్ణించారు. నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండాగా, స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకం నేటికి 25 వసంతాల మైలురాయిని అధిగమించిందని పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ముగింపు వేడుకల సందర్భంగా కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు, అభిమానులకు శు భాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ఓ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ఒక విప్లవమని, తెలంగాణ అస్తిత్వం కోసం మళ్లీ పునరంకితం కావాల్సిన సమయం వచ్చిందని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను విమర్శిస్తూ, కేసీఆర్ నాయకత్వ ప్రాముఖ్యాన్ని హరీశ్‌రావు వివరించారు. నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసిన ధిక్కార వేదిక బీఆర్ఎస్ అని, ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిందని కొనియాడారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం అడుగంటిందని, అరాచకం తాండవిస్తోందని ఆరోపించారు. ప్రజల గుండెల్లో ఇప్పుడు 'రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి' అనే నినాదం మార్మోగుతోందని తెలిపారు. నిలిచిపోయిన తెలంగాణ ప్రగతి రథం మళ్లీ పరుగులు తీసే రోజు దగ్గరలోనే ఉందని, గులాబీ జెండా సగర్వంగా మళ్లీ ఎగురుతుందని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

ధాన్యం కోనే దిక్కుల లేకుండా పోయింది

బిజెపి ఎంపి తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం

ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు

బిఆర్ఎస్ ఎంపిలు ఉంటే రణరంగం సృష్టించేవారు

తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధిరే కెసిఆర్

హైదరాబాద్,

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేత కావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు. కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను



ఎప్పుడూ రాజీ పడలేదు..అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్ అన్నారు.బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బ్రిటిషర్లు భారత్, పాకిస్థాన్‌ను వేరుచేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరుచేశారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోనే ఉన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా 16మంది రాష్ట్ర ఎంపీలు ఎవరూ దానిపై కనీసం అభ్యంతరం తెలుపకుండా మౌనంగా ఉన్నారని.. అదే పార్లమెంట్‌లో మన ఎంపీలు ఉండుంటే తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు రణరంగం చేసేవాళ్లు అని పార్టీ అంతర్గత సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ 16 మంది కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వాళ్లకు తెలంగాణ పౌరుషం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ తేజస్వి సూర్య అనే వెధవ మాట్లాడిన మాటలను ఎందుకు ఎండగట్టలేదని నిలదీశారు. అదే ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పించేటోళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండి పౌరుషంగా లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగం నుంచి ఇతర అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం భూముల కబ్జాల్లో నంబర్‌వన్, కూలగొట్టడంలో నంబర్‌వన్‌గా నిలబట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో చేతకానితనంతో ఉన్నదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లు లేకపోవడం వల్ల రైతన్నలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే తీవ్రంగా బాధ అవుతుందని అన్నారు. చిల్లర కూతలు, చిల్లర మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులను చూస్తే జాలి వేస్తుందని అన్నారు. ఇక ఈ అంతర్గత సమావేశంలోనే జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ కార్యవర్గానికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని పార్టీ జనరల్ సెక్రటరీగా ప్రకటించారు.

## మే డే ఏర్పాట్లు ముమ్మరం

అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

ఉత్సవాలకు మంత్రుల రాక.. ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

మే 1 న నిర్వహించే మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఛాంబర్ లో మేడే సందర్భంగా ఉదయాత్య భవన్‌లో నిర్వహించే కార్యక్రమాలకు ఇద్దరు మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు



చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలతో నోట్స్, అవార్డులు, బుక్‌లెట్లు సిద్ధం చేసి పంపిణీ చేయాలని, ప్రతి విభాగం తమ శాఖకు సంబంధించిన సమాచారాన్ని స్పష్టంగా అందించేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఎంప్లాయిమెంట్, లేబర్, ఈఎస్ఐ, మెప్మా, సిటీ, ఫ్యాక్టరీల శాఖలకు చెందిన అధికారులు తమ తమ విభాగాల వారీగా సమగ్ర నివేదికలు (డిపార్ట్‌మెంట్ వైస్ నోట్స్) సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్మికుల సంక్షేమం, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య భద్రత, పట్టణ పేదల అభివృద్ధి వంటి అంశాలపై వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని చెప్పారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో వేదిక నిర్వహణ, తదితర అంశాలలో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశానికి కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ అరుణ, ఫ్యాక్టరీస్ శాఖ డిప్యూటీకమిషనర్ శ్రీదేవి, ఎంప్లాయిమెంట్ జిల్లా ఆఫీసర్ పద్మ, మెప్మా పిడి శ్రీనివాస్, ఈఎస్ఐ అధికారి అరుణకుమారీ ,ఐటిఐ ఏటిసి ప్రిన్సిపల్ నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

## పానగల్ ఫ్లైఓవర్‌పై సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

అక్షరకలం నల్గొండ

నల్లగొండ పట్టణంలోని పానగల్ ఫ్లై ఓవర్ పై సోమవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన సాయి సందీప్ (35) అనే సాఫ్ట్ వేర్ ఇంజనీర్ దుర్మరణం చెందాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.



సాయి సందీప్ తన స్వగ్రామం నరసరావుపేట నుండి హైదరాబాద్ కు వెళుతుండగా ఆయన ప్రయాణిస్తున్న కారు అతివేగంతో ఫ్లై ఓవర్ పై నిలిచి ఉన్న లారీని బలంగా ఢీకొట్టింది. దీంతో సాయి సందీప్ కారులో ఇరుక్కుని మృతి చెందాడు. మృతదేహాన్ని కారు నుండి బయటకు తీసే పరిస్థితులు కూడా లేనంతగా కారు ధ్వంసం అయ్యింది. టూ టౌన్ సీఐ రాఘవరావు, ఎస్సై సైదులు సమాచారం అందిన వెంటనే ఘటనాస్థలికి చేరుకొని జెసిబి సహాయంతో కారును బయటకు తీసి మృతదేహాన్ని కారు నుండి బయటకు తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ వేగవంతంగా పూర్తి చేయాలి -- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

అక్షరకలం నల్గొండ

ఫార్మర్ రిజిస్ట్రీ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు.సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మండల స్థాయి వ్యవసాయ అధికారులతో ఈ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతులు పెద్ద సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున అక్కడికి వచ్చిన వారితో మాట్లాడి వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు ఇంటింటికి తిరిగి నమోదు చేయించాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా రైతులకు అవగాహన కల్పించి నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆధార్‌కు మొబైల్ నంబర్ లింక్ లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కాగా ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం రైతుల



కోసం ప్రత్యేకంగా రూపొందించిన డిజిటల్ డేటాబేస్ (అగ్రీ స్టాక్)లో రైతుల వివరాలను నమోదు చేసే ప్రక్రియ, ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయం అండ్ రైతు సంక్షేమ శాఖతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. నమోదు కోసం ఆధార్ నంబర్ భూమి వివరాలు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌పోలం పాస్ పుస్తకం ఉంటే సరిపోతుంది. రైతు వేదికలో ఏఈఓ ద్వారా ఉచితంగా నమోదు చేస్తారు. మీ సేవ కేంద్రంలో రూ.15 మాత్రమే తీసుకొని నమోదు చేస్తారు. దీనివల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి సులభం అవడమే కాకుండా, పంటల బీమా సదుపాయం రుణాలు, సబ్సిడీలు త్వరగా పొందే అవకాశం ఉంటుంది. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్స్ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి శ్రవణ్ కుమార్, ఏడిఏ లు ఏవోలు, ఏఈఓ లు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో "నో స్టాక్" బోర్డులు పెడితే చర్యలు

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ హెచ్చరిక

క్యాన్లలో ఆయిల్ విక్రయాలపై నిషేధం

వ్యవసాయ అవసరాలకు ప్రాధాన్యత

సరిహద్దుల్లో నిఘా, ప్రతిరోజూ పర్యవేక్షణకు వాట్సాప్ గ్రూపుల ఏర్పాటు

జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు

హార్వెస్టర్ల కోసం వచ్చే వారికి ఏఈఓల ధృవీకరణతో సరఫరా

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

నల్గొండ జిల్లాలో పెట్రోల్, డీజిల్ కు ఎలాంటి కొరతలేదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ప్రజలు భయాందోళనలతో ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయవద్దని ఆయన కోరారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతున్నప్పటికీ జిల్లాలో పెట్రోల్, డీజిల్ కి ఎలాంటి కొరతలేదని, అవసరమైన స్టాక్స్ ఉన్నాయని చెప్పారు.సోమవారం అయన తన ఛాంబర్ లో పౌరసరఫరాల అధికారులు, పెట్రోల్, డీజిల్ కంపెనీల సరఫరాదారులు, బంకుల అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులతో ఏర్పాటు



చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు భయాందోళనలతో ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయడం వల్ల కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. అందువలన ఎవరు ఆందోళన చెంది ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనవద్దని చెప్పారు. సరిపడినంత పెట్రోల్, డీజిల్ ఉన్నందున జిల్లాలో ఏ బంకు లో "నో స్టాక్ బోర్డులు" పెట్టకూడదని చెప్పారు. అలాగే పెట్రోల్, డీజిల్ బంకుల యజమానులు అడ్వాన్స్ ఇండెంట్ పంపించాలని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయకుండా అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లను అప్రమత్తం చేయాలన్నారు. పౌర సరఫరాల అధికారులు ప్రతిరోజు పెట్రోల్ బంకులను తిరిగి పరిస్థితులను సమీక్షించాలని,ప్రజలు భయంతో ఎక్కువ మొత్తంలో ఆయిల్ కొనుగోలు చేయడాన్ని తగ్గించాలని చెప్పారు. ప్రత్యేకించి క్యాన్లలో పెట్రోల్ ,డీజిల్ కొనుగోలుకు అనుమతించవద్దని ఆయన స్పష్టం చేశారు .ప్రభుత్వ పనులకు సంబంధించి సరిపోయినంత కనీస స్టాక్ ను పెట్రోల్ బంకులు డీజిల్ బంకులలో ఉంచాలని సోమవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున వరి కోతలు, అలాగే ధాన్యం తీసుకు వెళ్లే లారీలు, ట్రాక్టర్లు, పౌరసరఫరాల చౌక ధర దుకాణాల పంపిణీ వాహనాలు వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఎవరైనా హార్వెస్టర్ల కోసం డీజిల్ కు వస్తే సంబంధిత వ్యవసాయ అధికారి ద్వారా వివరాలను కనుక్కొని పెట్రోల్, డీజిల్ ను ఇవ్వాలని చెప్పారు.ప్రతి రోజు పెట్రోల్, డీజిల్ సరఫరాలను సమీక్షించేందుకు వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ఆపరేషన్స్ లో పాల్గొనే వాహనాలు, బంకులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటికి పెట్రోల్ ,డీజిల్ అందే విధంగా డిఎస్ఓ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్లు చూడాలన్నారు. ఎక్కడైనా అడ్వాన్స్ ఇండెంట్ పెట్టి 24 గంటలు గడిచినప్పటికీ ఆయిల్ వాహనం రానట్లయితే తక్షణమే వివరాలను కనుక్కొని ఆ వెహికల్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా పెద్ద సంఖ్యలో వాహనాలు పెట్రోల్, డీజిల్ కోసం నిలిచి ఉండడాన్ని గమనిస్తే తక్షణమే వివరాలు సేకరించి అందుకు గల కారణాలను విశ్లేషించాలన్నారు. రెవిన్ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్డీవో లావణ్య, డీఎస్ఓ వెంకటేష్, పౌరసరఫరాల డిఎం రామ్ పతి నాయక్ ,డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, ఆయిల్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఎరమాద శ్రీనివాస్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## రాఘవాపురం లో రైతు భీమా, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ మండలం రాఘవా పురం గ్రామానికి చెందిన రైతు చిత్రల బస్వయ్య ఇటీవల మరణించారు. భువనగిరి ఎమ్మెల్యే



కుంభం అనిల్ కుమార్ సహకారంతో రైతు భీమా 5 లక్షల రూపాయల చెక్కును బస్వయ్య కుటుంబ సభ్యులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.అలాగే గ్రామానికి చెందిన న్యాలపట్ల వాణి అనారోగ్యానికి గురి కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎం రిలీఫ్ ఫండ్) కింద మంజూరైన 36 వేల రూపాయల చెక్కును బాధితురాలికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్టొల్ల శ్యాం గౌడ్, రాఘవాపురం గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, వార్డు సభ్యులు తొరుపునూరి రవి, న్యాలపట్ల అజయ్, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల కుమారస్వామి, నాయకులు రత్నన్ని కృష్ణ, అంబటి చంద్రయ్య, బండారి వెంకట స్వామి, న్యాలపట్ల పాండు, అంబటి నగేష్, మహేష్, కొమ్ము మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘాలే ఇక పెట్రోల్ బంక్ నిర్వాహకులు

కలెక్టర్ చంద్రశేఖర్

మహిళలను కోటేశ్వర్లు చేయడమే లక్ష్యం

అక్షరకలం నల్గొండ

మహిళలను కోటీశ్వరులు చేయడంలో భాగంగాజిల్లాలో మహిళా సాధికారతను మరింత బలోపేతం చేస్తూ, మహిళలను ఆర్థికంగా బలమైన స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.సోమవారం



కలెక్టర్ ఛాంబర్ లో మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ పెట్రోల్ బంక్ పరిసర ప్రాంతంలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, మైనారిటీ కాలేజీ, యంగ్ ఇండియా స్కూల్ వంటి విద్యాసంస్థలు ఉండటం వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అందువల్ల అదే ప్రాంగణంలో మార్కెట్, మినీ సూపర్ మార్కెట్, కాఫీ షాప్, స్టేషనరీ దుకాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు.హైదరాబాద్ స్థాయి నాణ్యమైన సరుకులను తెచ్చి, వినియోగదారులకు మంచి సేవలు అందించేలా వ్యాపారాలను అభివృద్ధి చేయాలని, ఈ సంస్థలను పూర్తిగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోనే నిర్వహించాలని సూచించారు. మహిళా సంఘాల కుటుంబాల్లో ఉన్న ఎంబీఏ, బీటెక్ చదివిన యువతకు ఈ వ్యాపారాలలో ఉపాధి కల్పించాలని కూడా పేర్కొన్నారు. పెట్రోల్ బంక్ నిర్వహణకు సుమారు 18 మంది సిబ్బంది అవసరం ఉంటుందని, వారికి తగిన శిక్షణ ఇచ్చి జిల్లా సమాఖ్య ద్వారా మహిళలను నియమించాలని తెలిపారు. అదేవిధంగా, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మహిళా భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా సంఘాలు పరస్పరం చర్చించుకుని వ్యాపారాలపై నిర్ణయాలు తీసుకొని, ప్రభుత్వ మద్దతుతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ,జిల్లా మహిళ సమైక్య మేనేజర్ అనిత,డిపిఎం వీరయ్య, ఏపీఎం శ్రవణ్ కుమార్,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మాధవి, కార్యదర్శి సరిత, కోశాధికారి సునీత హాజరయ్యారు.

## బాలల భద్రతే ప్రథమ కర్తవ్యం" -- సన్నిధి హోంలో ఎస్పీ డి.జానకి అవగాహన శిబిరం

మహబూబ్ నగర్. ఏప్రిల్ 27 అక్షర కలం :

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బాలల రక్షణపై చైతన్యం కల్పించే దిశగా కీలక చర్యలు చేపట్టారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏనుగొండలోని సన్నిధి అనాధ బాలల హోంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ బాలబాలికలతో ఆత్మీయంగా మమేకమై, వారి భద్రతపై విలువైన సూచనలు అందించారు. ముఖ్యంగా "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" అంశాన్ని సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించి, అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ఇక మాదకద్రవ్యాల ప్రమాదాలపై కూడా ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, అలవాట్లు ఎలా మొదలవుతాయి, యువత భవిష్యత్తును ఎలా దెబ్బతీస్తాయో ఉదాహరణలతో వివరించారు. పిల్లలు ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, గురువులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. అనంతరం బాలబాలికలకు స్పోర్ట్స్ సామగ్రి పంపిణీ చేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో డిసిఆర్‌బి డీఎస్పీ రమణారెడ్డి, హోం ఇన్‌చార్జి, మహబూబ్‌నగర్ రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా పోలీసు శాఖ తరపున ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అధికారులు స్పష్టం చేశారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# పాంచజన్యం పూరించిన కవిత !

కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి షాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్దరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగునంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్దత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే



కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహాళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..... - కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 27(అక్షర కలం):-**

మే 03 న జరగనున్న యూజీసీ-నీట్ పరీక్షకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు ఆదేశించారు. ( యు జి సి - ఎన్ ఈ ఈ టి ) పరీక్షకు సంబంధించి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ నగేష్, రెవిన్యూ, పోలీస్, మెడికల్ అండ్ హెల్త్ టీజీ ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ, ట్రాన్స్పోర్ట్, ఇంటర్మీడియట్ ,పోస్టల్, ఆర్డిఓ విద్యా, వైద్య శాఖ అధికారులు, పలువురు ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 03వ తేదీ మధ్యాహ్నం ,02.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు విద్యార్థులకు




ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు, నిరంతర విద్యుత్, శానిటేషన్, తరగతి గదుల శుభ్రత, బెంచీలు, బస్ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలన్నీ ఈ నెల 30వ తేదీ లోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నీట్ కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ హుస్సేన్ ఇతర అధికారులు, ప్రిన్సిపల్స్ హాజరయ్యారు.

## పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27:**

పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆఫ్టర్ కేర్ కార్యక్రమానికి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల



దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ దర్ని మధుకర్ మాట్లాడుతూ, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బాలల భద్రత, రక్షణ వారాన్ని మే 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు సోమవారం చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్ లో ఉన్న పిల్లలకు అవసరమైన ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, కుల దృవీకరణ, బ్యాంక్ ఖాతా, జనన ధ్రువీకరణ, ఇతర పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా నౌండ్ల సంతోష్ చారి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27:**

దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా జిల్లాకు చెందిన నౌండ్ల సంతోష్ చారి నియమితులయ్యారు. 1968లో స్థాపించబడిన ఈ సంఘం గత 58 సంవత్సరాలుగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సమాజ అభివృద్ధి కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందింది.

సంఘ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశ్విని కుమార్, జాతీయ నాయకుల బృందం రాంచి నుండి హైదరాబాద్‌కు విచ్చేసి, నూతన అధ్యక్షుడు నౌండ్ల సంతోష్ చారికి నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అశ్విని కుమార్ మాట్లాడుతూ, గత అధ్యక్షుడి పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అనేక నెలలుగా పరిశీలన జరిపినట్లు తెలిపారు. అనేక మంది అభ్యర్థుల్లో నౌండ్ల సంతోష్ చారి నిజాయితీ, సంఘ కార్యక్రమాల్లో చురుకుదనం, మంచి వ్యక్తిత్వం, సమాజంతో బలమైన అనుబంధం కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందినందున ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయన నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని, సమాజానికి మరింత సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం



చేస్తూ, నౌండ్ల సంతోష్ చారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని.... - అదనపు కలెక్టర్ నగేష్....



**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 27(అక్షర కలం):-**

సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చి ప్రజలు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, పరిష్కారంలో జాప్యం వహించొద్దని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతగా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి 80 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ పార్క్ పునరుద్దరణ పనులు వేగవంతం చేయండి

**రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయించిన కదా**

**సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యం లో మే 10 వరకు గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్ లు పూర్తి చేసి శంకుస్థానకు కు సిద్ధం చేయండి**

**రాజీవ్ పార్క్ లో పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేసిన జగ్గారెడ్డి**

**సంగారెడ్డి ప్రతినిది,అక్షరకలం..**

రూ.3 కోట్లతో వ్యయంతో చేపడుతున్న రాజీవ్ పార్క్ పునరుద్దరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాజీవ్ పార్క్ లో పర్యటించి పనులను పరిశీలించి మున్సిపల్ అధికారుల కు పలు సూచనలు చేశారు. రాజీవ్ పార్క్ ఎంట్రెన్స్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం ఉన్న చోట ఆకర్షణీయమైన ల్యాండ్ స్కేప్ డిజైన్ ఏర్పాటు చేయాలని, ఇప్పుడున్న బ్లాక్ గ్రానైట్ స్థానం లో వేరే టైల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. పార్క్ లో ఉన్న మ్యూజిక్ ఫౌంటెన్ పాడైన నేపథ్యం లో కొత్త అధునాతన మ్యూజిక్ ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని రోజూ సాయంత్రం వేళలో రెండు పాటల తో ఫౌంటెన్ నడిచే విధంగా ఉండాలని కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడి సూచించారు. ఇప్పుడు మంజూరు అయిన 3 కోట్ల తో కేవలం పునరుద్ధరణ పనులకే సరిపోతాయని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. మ్యూజిక్ ఫౌంటెన్ ల తో పాటు, 2ు,3ు లేజర్ ఫౌంటెన్ లు, పార్క్ లో మిగిలిపోయిన అన్ని పనులకు సంబంధించి పూర్తి ప్రతిపాదనలను బుధవారం లో గా సిద్ధం చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. పార్క్ లో ప్రత్యేక కృత్రిమ పాండ్ ను నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. పాండ్ లో పెడల్ బోట్లు, సందర్శకులు కూర్చునే విధంగా పాండ్ చుట్టూ బెంచి లు ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి సూచించారు. పార్క్ లో ప్రత్యేకంగా స్కేటింగ్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. సంగారెడ్డి కి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యం లో మే 10 లోగా పార్క్ లో



గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్ నిర్మాణాలు పూర్తి చేయాలని , పార్క్ ముందు భాగం లో పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఫౌండేషన్ స్టోన్ వేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారుల కు జగ్గారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ డిఈ, నాయకులు తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## లోక్ అదాలత్‌ల విజయానికి పునాది వేయండి

మహబూబ్‌నగర్. ఏప్రిల్ 27 .అక్షర కలం : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవల విస్తరణకు కసరత్తు ప్రారంభమైంది. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు 2026 సంవత్సర క్యాలెండర్ కార్యక్రమాలలో భాగంగా, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఙుఙూ) మహబూబ్‌నగర్ కార్యాలయంలో మీడియేటర్స్, ప్యానెల్ అడ్వకేట్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంస్థ కార్యదర్శి డి. ఇందిరా అధ్యక్షత వహించారు. సమావేశంలో న్యాయ సేవల విస్తరణ, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడం, లోక్ అదాలత్‌లను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కోర్టుల భారాన్ని తగ్గిస్తూ, వివాదాలను సఖ్యపూర్వకంగా పరిష్కరించడంలో మీడియేటర్స్, ప్యానెల్ అడ్వకేట్స్ కీలక పాత్ర పోషించాలని కార్యదర్శి సూచించారు. అధ్యక్షులు మాట్లాడుతూ, కోర్టుల వెలుపలే రాజీ సాధించడం ద్వారా ప్రజలకు సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని తెలిపారు. అందువల్ల గ్రామ స్థాయి వరకు న్యాయ సేవలను విస్తరించి, ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్‌లలో పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించడం, పక్షాల మధ్య రాజీ సాధించడం, న్యాయ అవగాహన కార్యక్రమాలను గ్రామ స్థాయిలో విస్తరించడం వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమాల అమలులో మరింత సమర్థత కోసం పాల్గొన్న మీడియేటర్స్, నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. జిల్లాలో న్యాయ సేవలను మరింత ప్రజలకు చేరువ చేసి, న్యాయపరమైన అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక


# ఆట






# బెంగాల్ ఎన్నికల వేళ చిక్కుల్లో యూసఫ్ పఠాన్

మహానగరం ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో జరిగిన ఒక చిన్న వివాదం చిలికి చిలికి గాలివానలా మారి, చివరకు పోలీసు కేసులకు దారితీసింది. టీమ్ ఇండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్ మామ, ఆయన కుమారుడు మరియు మరో బంధువు కలిసి ఒక వ్యక్తిపై, అతని కుటుంబంపై దాడి చేశారనే ఆరోపణలతో ముంబై పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం.. ఈ గొడవ రెండు రోజుల క్రితం ప్రారంభమైంది. ముంబైలో కురిసిన వర్షాలకు రోడ్లపై గుంతల్లో నీరు చేరింది. ఆ దారిలో వెళ్తున్న ఒక కారు, గుంతలోని నీటిని రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిపై చిమ్మింది. ఈ చిన్న కారణంతో ఆగ్రహానికి గురైన నిందితులు, కారులో ఉన్న వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా ముదిరి పరస్పర దాడుల వరకు వెళ్లింది. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన బైకుల్లా పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా పోలీసులు పలు కీలక ఆధారాలను సేకరించారు.ఘటనా స్థలంలో ఉన్న సీసీటీవీ కెమెరాల ద్వారా నిందితులను స్పష్టంగా గుర్తించారు.దాడికి ఉపయోగించిన వెదురు కర్రలు, బేస్ బాల్ బ్యాట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై భారతీయ న్యాయ సంహిత (గతంలో ఖ్రాజ) లోని సెక్షన్ 118(2), 115(2), 324, 352, 351(2), మరియు 3(5) కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం ముగ్గురిని అరెస్ట్ చేయగా, ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. నిందితులను కోర్టులో హాజరుపరిచినప్పుడు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు మరియు సీసీటీవీ ఫుటేజ్ తమ వద్ద బలంగా ఉన్నాయని పోలీసులు కోర్టుకు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచార పర్వం కొనసాగుతున్న తరుణంలో,ఒక సిట్టింగ్ ఎంపీ అయిన యూసుఫ్ పఠాన్ బంధువులు ఇలాంటి గొడవల్లో అరెస్ట్ కావడం రాజకీయంగా ప్రాధాన్యత ంంది. ప్రత్యర్థి పార్టీలు ఈ అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించే అవకాశం కనిపిస్తోంది. నగరాల్లో పెరుగుతున్న ట్రాఫిక్, ఒత్తిడి వల్ల చిన్న చిన్న కారణాలకే ప్రజలు విచక్షణ కోల్పోయి దాడులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డుపై వెళ్లేటప్పుడు సహనం పాటించకపోతే, అది ఎంతటి వారినైనా చట్టం ముందు నిలబెడుతుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. పోలీసులు పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.




# నిమ్మకాయ మంత్రం వెనుక అసలు రహస్యం!?

ఐపీఎల్ మ్యాచ్ లు జరుగుతున్నప్పుడు తరచుగా వింత సంఘటనలు జరుగుతుంటాయి. ఇటీవల సీఎస్కే, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ అభిమాని చేసిన 'ఫన్నీ బ్లాక్ మ్యాజిక్' సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. ఆ క్షణంలో ఏం జరిగిందో.. దాని వెనుక ఉన్న కథేమిటో ఆ వ్యక్తే స్వయంగా వివరణ ఇచ్చాడు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఓ యువకుడు గ్యాలరీలో కూర్చుని చేతిలో నిమ్మకాయ పట్టుకుని వింతగా మంత్రాలు చదువుతున్నట్లు యాక్టింగ్ చేశాడు. యాదృచ్ఛికంగా ఆ వ్యక్తి అలా చేయగానే మైదానంలో వికెట్ పడటంతో నెటిజన్లు దాన్ని చేతబడి అంటూ సరదాగా ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. టీవీ కెమెరాలు కూడా ఆ దృశ్యాన్ని బంధించడంతో ఆ వ్యక్తి రాత్రికి రాత్రే ఫేమస్ అయిపోయాడు. ఈ ఘటనపై స్పందించిన ఆ యువకుడు (సన్నీ), తనకు చేతబడులు లేదా మంత్రాలు ఏమీ తెలియవని స్పష్టం చేశాడు.

# మధ్య ఓవర్లలో పట్టు కోల్పోయాం: శుభ్‌మన్ గిల్

ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 99 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్.. ముంబై బౌలర్ల ధాటికి కేవలం 100 పరుగులకే చాపచుట్టేసింది. అయితే జట్టు మొత్తం బ్యాటింగ్‌లో విఫలమైనప్పటికీ.. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రం ఈ ఓటమికి బౌలర్లనే బాధ్యులను చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రజెంటేషన్ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. తమ బౌలర్లు మధ్య ఓవర్లలో ధారాళంగా పరుగులు ఇచ్చేశారని అసహనం వ్యక్తం చేశాడు. పిచ్ స్లోగా ఉన్నందున ఇక్కడ 160 నుంచి 170 పరుగులు సరైన స్కోరు అని.. కానీ ముంబైని తక్కువ స్కోరుకు కట్టడి చేయడంలో తమ బౌలర్లు విఫలమయ్యారని గిల్ పేర్కొన్నాడు. సరైన లెంగ్త్‌లో బంతులు వేయకపోవడం వల్లే ముంబై భారీ స్కోరు సాధించిందని ఆయన అభిప్రాయపడ్డాడు.భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు కనీస పోరాట పటిమను కూడా కనబర్చలేదు. ఇన్నింగ్స్ మొదటి బంతికే సాయి సుదర్శన్ ఔట్ కాగా.. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు కూడా క్రీజులో నిలబడలేకపోయారు. ముంబై బౌలర్లు అశ్వని కుమార్ (4/24), మిచెల్ సాంట్నర్,అల్లా ఘజన్‌ఫర్ చెలరేగడంతో గుజరాత్ పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోయింది. చివరకు 100 పరుగులకే ఆలౌట్ అయి ఐపీఎల్ చరిత్రలో తమ జట్టుకు ఉన్న అతిపెద్ద ఓటమి రికార్డును (99 పరుగులు) నమోదు చేసుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్, తిలక్ వర్మ (101లి) వీరోచిత సెంచరీతో 199 పరుగులు చేసింది. నిజానికి గుజరాత్ బౌలర్ కగిసో రబాడ పవర్‌ప్లేలోనే 3 వికెట్లు తీసి ముంబైని దెబ్బతీసినా.. మిడిల్ ఓవర్లలో ఇతర బౌలర్లు తిలక్ వర్మను అడ్డుకోలేకపోయారు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో ముంబై బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోవడంతో గుజరాత్ చేతుల్లోంచి మ్యాచ్ జారిపోయింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక








# క్రైమ్ థ్రిల్లర్ కథ...పరమ పదసోపానం

అర్జున్ అంబటి, జెనిఫర్ ఇమాన్యుయేల్ జంటగా నటించిన చిత్రం 'పరమపద సోపానం'. స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ శిష్యుడు నాగ శివ దర్శకుడిగా పరిచయమవుతూ తెరకెక్కించిన ఈ యాక్షన్ రివెంజ్ డ్రామా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఈ సినిమా ఏ మేరకు ఆకట్టుకుందో విశ్లేషణలోకి వెళ్లి తెలుసుకుందాం. హెల్త్ కమిషనర్ సత్యప్రకాష్ (కోటేశ్వరరావు) దారుణ హత్యతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడుతుంది. ఈ హైప్రొ÷ల్ కేసును ఛేదించే బాధ్యతను అశ్వద్ధామ (అజయ్ రత్నం) స్వీకరిస్తాడు. అయితే ఈ కేసులో ప్రధాన సాక్షిగా అర్జున్ (అర్జున్ అంబటి) అనే గేమింగ్ డిజైనర్‌ను గుర్తిస్తారు. అయితే, అర్జున్ ఓ మానసిక సమస్యతో బాధపడుతుంటాడు. తనను ఎవరో చంపాలని ప్రయత్నిస్తున్నారనే భయంలో ఉన్న అర్జున్‌కు రక్షణగా క్రైమ్ బ్రాంచ్ సీఐ నేహా (జెనిఫర్ ఇమాన్యుయేల్) బృందాన్ని నియమిస్తారు.



# దిల్ రాజ్ నిర్మాతగా సల్మాన్ మూవీ

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలీవుడ్ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా విడుదలైన ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతోంది. షూటింగ్ ప్రారంభంపై స్పందించిన సల్మాన్ ఖాన్, ఈ భారీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌ను వచ్చే ఏడాది ఈద్ పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ నిరాశ చెందవద్దు. మీ అంచనాలకు తగ్గట్టుగానే ఈ సినిమా ఉంటుంది అని అభిమానులకు హామీ ఇచ్చారు. ప్రతి ఏడాది ఈద్ సందర్భంగా ఆయన సినిమాలు విడుదలై భారీ విజయాలు సాధించడం తెలిసిందే. ఈ సినిమాలో సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్నారు. తెలుగు చిత్రసీమలో విజయవంతమైన సినిమాలతో గుర్తింపు పొందిన వంశీ పైడిపల్లి ఈ సినిమాతో హిందీ చిత్రసీమలో అడుగుపెడుతున్నారు. సల్మాన్ ఖాన్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్, భావోద్వేగాల మేళవింపుతో కథ సిద్ధం చేసినట్లు సమాచారం. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో, ప్రేక్షకులను ఆకట్టుకునే యాక్షన్ సన్నివేశాలతో సినిమా రూపొందనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి.



# యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్న దీపిక

షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మూవీ 'కింగ్'. ఈ సినిమాలో షారుక్‌కు జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా జరుగుతోన్న షూటింగ్ షెడ్యూల్‌లో ఆమెపై యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. రెండోసారి తల్లి కానున్నట్లు దీపిక ఇటీవల ప్రకటించారు. దీంతో ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను తగ్గిస్తారని అంతా అనుకున్నారు. దానికి భిన్నంగా ఏప్రిల్ 21, 22 తేదీల్లో దీపిక భారీ యాక్షన్ సీన్స్ చేశారట. ప్రత్యేకంగా వేసిన సెట్‌లో ఈ పోరాట సన్నివేశాలు రూపొందించినట్లు సమాచారం.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## చింతపల్లిలో వైకుంఠ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరకలం దేవరకొండ**

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైకుంఠ రథాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. దాచేపల్లి పద్మ జ్ఞాపకార్థం, దాచేపల్లి యాదయ్య కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఈ రథాన్ని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల కోసం స్మశాన వాటికకు తరలించేందుకు ఈ రథాన్ని ఉచితంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇందుకు అయ్యే ఖర్చును గ్రామ పంచాయతీ భరిస్తుందని, పేద ధనిక తేడా లేకుండా అందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కొండభీమనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మిషన్ కాంపౌండ్ కాలనీలో స్టీవెన్-సలోమా దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణకు బిఆర్ఎస్ శ్రీరామరక్ష - - మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**అక్షరకలం దేవరకొండ**

తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నా, ప్రజలు ఆత్మగౌరవంతో స్వయంపాలన సాగిస్తున్నారన్నా అది కేసీఆర్ కృషి, బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం వల్లే సాధ్యమైందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం (సిల్వర్ జూబ్లీ) సందర్భంగా దేవరకొండ పట్టణంలోని 16వ వార్డులో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో నాలుగు కోట్ల ప్రజలను ఏకం చేసి తెలంగాణ కల సాకారం చేసిన ఘనత కేసీఆర్ గారిదేనన్నారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యమకారులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, రేవంత్ రెడ్డి పాలనతో ప్రజలు విసుగు చెందారని రవీంద్ర కుమార్ విమర్శించారు. ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘనవిజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, కిషన్ నాయక్, నీల రవికుమార్, కౌన్సిలర్ రుప్లా నాయక్, వేముల రాజు, పొట్ట మధు, ముత్యాల రవి, రాజేష్, జనీబాబ, ఇలియాస్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**అక్షర కలం : చిట్యాల**

మండుతున్న ఎండల దృష్ట్యా నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న ఉరుమడ్ల గ్రామ ఉపాధి హామీ కూలీల దాహార్తిని తీర్చేందుకు సోమవారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకుడు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో, గ్రామ యువజన నాయకుడు జన్నపాల రాము సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో కూలీల ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించిన నాయకులకు కూలీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ ఝాన్సీ, జన్నపాల రేణుక, రాచమళ్ళ సంధ్య, గురిజ మమత, రూపని వనజ, ఉయ్యాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,27)**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ,బాలల భద్రత వారం (27 నుంచి వచ్చే నెల 2 వరకు ) కార్యక్రమాలలో భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం కలెక్టరేట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన దత్తత సహాయ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సీ. హెచ్. ప్రియాంక ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..జిల్లాలో పిల్లల్ని దత్తత తీసుకునే వాళ్ళు చట్టపరంగా ఎలాంటి చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా తీసుకోవాలని తెలిపారు. ఒకవేళ చట్టాన్ని అతిక్రమించి పిల్లల్ని అమ్మడం, కొనడం చేసినట్లయితే తర్వాత ఎదురయ్యే చట్టపరమైన పర్యవసానాలను గురించి వివరించారు.

# బాలల రక్షణ మన "అందరి" బాధ్యత

- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్
- కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు దిశానిర్దేశం
- వారంలోగా ప్రభుత్వ ఆసుపత్రిలో మత్తు విముక్తి కేంద్రం ప్రారంభం కావాలి
- వచ్చే నెల నుండి పూర్తిస్థాయిలో 'ఈ-ఆఫీస్' అమలు
- బదిలీల్లో పారదర్శకత తప్పనిసరి సరని స్పష్టం
- జిల్లాలో త్వరలో భారీ జాబ్ మేళా.. ఖాళీల వివరాలు వెంటనే పంపాలి
- సంక్షేమం, అభివృద్ధిపై కలెక్టర్ ఆదేశాలు
- ఆర్టిఐ కమిషనర్ రానున్నందున అధికారులందరూ దరఖాస్తులు, రిజిస్టర్లు అన్నింటినీ సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశం

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 27 నుండి మే 2 వరకు నిర్వహించనున్న "బాలల భద్రత రక్షణ, మత్తు పదార్థాలకు నో చెప్పండి" సంక్షేమ వారోత్సవం పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా





అధికారులతో సమీక్షిస్తూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ వారం పైన పేర్కొన్న అంశంపై వారోత్సవాలను నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మండల స్థాయిలో ఈ కార్యక్రమాలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, జిల్లా అధికారులందరూ పాల్గొనాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ, బాలల పరిరక్షణ కమిటీ, పోలీస్, విద్యా శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, మత్తు పదార్థాలపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి విద్యార్థులకు సమాచారం చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో భాగంగానే జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఈ వారంలో మత్తు పదార్థాల డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ ను ఆదేశించారు. వచ్చే నెల నుండి పూర్తిస్థాయిలో అన్ని శాఖలు ఫైళ్లను ఈ- ఆఫీస్ ద్వారానే పంపించాలని చెప్పారు. జనగణన లో భాగంగా ప్రతి ఒక్కరు స్వీయ జన గణనను వెంటనే పూర్తి చేయాలని, ఈ విషయం పై అందరికి అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 28న జిల్లాకు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ రానున్నందున జిల్లా అధికారులందరూ వారి వారి కార్యాలయాలకు సంబంధించిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, రిజిస్టర్లు అన్నింటినీ సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పూర్తయిన చోట గృహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన పిర్యాదులన్నీ తక్షణమే పరిష్కరించాలని, ఈ అంశానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పడి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు జీవో జారీ చేసినందున జిల్లాలో బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, అందువల్ల ఆయా శాఖల వారీగా ఖాళీలను ఈ నెల 30లోగా జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారికి పంపించాలని ఆదేశించారు. అలాగే జిల్లా అధికారులందరూ క్షేత్రస్థాయి పర్యటనకు సంబంధించిన టూర్ డైరీ లను శనివారంలోగా సమర్పించాలని ఆదేశించారు. కాగా ఈ సోమవారం 58 ఫిర్యాదులు, ఇతర శాఖలకు 39 ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లాకు నూతనంగా కేటాయించిన ట్రైనీ ఐఏఎస్ అసిస్టెంట్ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నేటి "బాలలే రేపటి" పౌరులు

- విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- విద్యార్థులకు కలెక్టర్ చంద్రశేఖర్ స్ఫూర్తిదాయక సందేశం
- శిశు సంరక్షణ సంస్థల విద్యార్థులకు గుర్తింపు పత్రాల పంపిణీ

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



విద్యార్థులు బాగా చదివిఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్. అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత అండ్ రక్షణ, "మత్తు పదార్థాలకు నో చెప్పండి"అనే అంశంపై ఈ నెల 27 నుండి మే 2 వరకు నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని శిశు సంరక్షణ సంస్థల్లో ఉన్న విద్యార్థులు ఉన్నతికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ ల్లో ఆశ్రయం పొందుతున్న 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు గుర్తింపు పత్రాలు పంపిణీ చేశారు. జనన ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు, హెల్త్ కార్డులు, ఆధార్ కార్డులు, సేవింగ్ బ్యాంక్ ఖాతా పుస్తకాలను జిల్లా కలెక్టర్ బాలలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు సంరక్షణ సంస్థల్లో అందిస్తున్న సౌకర్యాలను బాలలు సద్వినియోగం చేసుకొని బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె. గణేష్, జిల్లా కో-ఆర్డినేటర్ (చైల్డ్ లైన్) బి. మహేశ్, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది ఉన్నారు.



## పిల్లల దత్తత పై విస్తృతమైన అవగాహన కల్పించాలి

**జిల్లా అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు వెంకారెడ్డి**

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ ఆదేశంతో జిల్లా బాలల పరిరక్షణ విభాగం యూనిట్ ఆధ్వర్యంలో " ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" లో భాగంగా దత్తత సహాయ వాణీ (అడాప్షన్ హెల్ప్ డెస్క్) మరియు చైల్డ్ వీక్ కి సంబంధించిన స్టాండిస్ ను సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు , వెంకారెడ్డి లు సందర్శించి దత్తతపై క్షేత స్థాయిలో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అక్రమ దత్తత జరగకుండా (ఇల్లీగల్ అడాప్షన్) సంబంధిత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అదేశించారు. అక్రమ దత్తత చట్టప్రకారం నేరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంక్షేమ శాఖ నరసింహ రావు, గ్రామీణాభివృద్ధి శాఖ నాగిరెడ్డి, వైద్యాశాఖ మనోహర్, సీడబ్ల్యూసీ చైర్మన్ జయశ్రీ, బీ ఆర్ బీ కో- ఆర్డినేటర్ అనంత లక్ష్మీ, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, మహిళా సాధికారత టీం, డీసీపీయూ, చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# చట్టబద్ధంగానే "దత్తత" తీసుకోవాలి

## అక్రమ దత్తత చట్టరీత్యా నేరం

### నల్లగొండ జిల్లా కలెక్టర్ స్పష్టీకరణ

### బాలల భద్రత, మత్తు పదార్థాల నియంత్రణపై వారోత్సవాలు ప్రారంభం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం





అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని అక్రమ దత్తత తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 27 నుండి మే 2 వరకు బాలల భద్రత అండ్ రక్ష మత్తు పదార్థాలకు "నోచెప్పండి" అనే అంశంపై వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. సోమవారం మహిళా, శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవలసి వస్తే తప్పనిసరిగా చట్టబద్ధంగా మాత్రమే దత్తత తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అక్రమ దత్తత చట్టరీత్యా నేరమని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దత్తత తీసుకోవాలనుకునే వారు మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించి చట్టపరమైన విధానాలను అనుసరించాలని తెలిపారు. మరింత సమాచారం కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం (బాలరక్ష భవన్, ఆర్టీసీ బస్టాండ్ వెనుక వీధి, నల్లగొండ)ను సంప్రదించాలని కోరారు. జిల్లాలో దత్తతపై అవగాహన పెంచేందుకు కలెక్టరేట్‌తో పాటు, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మిర్యాలగూడ, దేవరకొండ, హాలియా, నకిరేకల్, చిట్యాల, నాగార్జునసాగర్, చండూరు వంటి పట్టణాల్లో జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గ్రామస్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో దత్తతపై ప్రజలకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె. గణేష్, జిల్లా కో-ఆర్డినేటర్ (చైల్డ్ లైన్) బి. మహేశ్, చారుమతి చైల్డ్ కేర్ సంస్థ నిర్వాహకులు నాగసేనారెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది, బాలసదనం, శిశు గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటు లోకి తేవడం అభినందనీయం



అక్షరకలం కోదాడ

నగరాలకు ధీటుగా కోదాడ లో ధరణి వైద్య శాల... పూర్తి వ్యాపార ధోరణి లో కాకుండా సేవా భావం తో వైద్య శాల లో పేదలకు సేవలు అందించాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని పశువుల సంత బజారులో నూతనంగా నిర్మించిన ధరణి హాస్పిటల్ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, ప్రసాద్, కొత్తమాసు జనార్ధన్, చలిగంటి రంగా శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు



అక్షరకలం కోదాడ

ప్రముఖ పుణ్యక్షేత్రం మట్టపల్లి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం వద్ద గల ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం కార్యవర్గం ఎన్నికల్లో భాగంగా ఉపాధ్యక్షుడు, సహాయ కార్యదర్శి పదవులకు నామినేషన్ వేసేందుకు సహకరించిన ఆర్యవైశ్యులకు నాయకుడు బోనాల సైదారావు సోమవారం ధన్యవాదాలు తెలిపారు. గత 17 సంవత్సరాలుగా వాసవీ క్లబ్ తో పాటు ఆర్య వైశ్య సంఘాల్లో కీలకంగా ఉంటూ పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న తనపై ఉన్న నమ్మకంతో ఆదరించిన ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టు జహంగీర్ కి పితృ వియోగం

### పరామర్శించిన సహచర జర్నలిస్ట్ మిత్రులు



యాదాద్రి భువనగిరి అక్షర కలం


యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం గౌస్ నగర్ గ్రామానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ పాక జహంగీర్ తండ్రి పాక కొమరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాక జహంగీర్ ను పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా, ఉపాధ్యక్షులు ఖదీర్, రెహమాన్ జర్నలిస్టులు ఫిరోజ్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

### ఈ నెల 29న చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'దోస్త్' గైడెన్స్

అక్షరకలం, చండూరు

ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉన్నత విద్యా మార్గాలపై స్పష్టతనిచ్చేందుకు చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదిక కానుంది. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్ ) ద్వారా ప్రవేశాలు పొందే విధానంపై ఈ నెల 29న బుధవారం ఉదయం 11:00 గంటలకు కళాశాల ప్రాంగణంలో 'ప్రవేశాలపై పరిచయ తరగతి' నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఘనశ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో భాగంగా విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, వెబ్ ఆప్షన్ల నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీట్ల కేటాయింపు మరియు కాలేజీ రిపోర్టింగ్ విధానంపై నిపుణులు పూర్తి అవగాహన కల్పిస్తారు. విద్యార్థులు తమ సందేహాలను నేరుగా అడిగి తెలుసుకునేలా ప్రత్యేకంగా ఇంటరాక్టివ్ సెషన్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కావున ఈ ఏడాది డిగ్రీలో చేరాలనుకునే విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## పడమటి సోమారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం





అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు బీపీ, షుగర్, ఎక్స్‌రే తదితర పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ మౌనిక, పడమటి సోమారం గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య, ఉప సర్పంచ్ ప్రదీప్ గౌడ్, కార్యదర్శి వేణు గౌడ్, గ్రామ పాలకవర్గం సభ్యులు నాగలక్ష్మి కృష్ణ , సదానందం, నూనె అమృత, ఎండీ ఉస్మాన్ రేష్మ, గ్రామ పెద్దలు గణేష్ యాదవ్, బసవయ్య గౌడ్, కందాడి రవీందర్ రెడ్డి, బద్దం బుక్షపతి, వంటల బిక్షపతి, ఆకుల బసవయ్య, బద్దం సురేష్, అరుణ్ గౌడ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

అక్షరకలం, చండూరు

?చండూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయం పేద కుటుంబాలకు ఎంతో భరోసానిస్తుందని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. తహసీల్దార్ రమాకాంత్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రెవెన్యూ విభాగం నుండి ఆర్.ఐ లు ప్రసన్న, మురళీకృష్ణలతో పాటు కార్యాలయ సిబ్బంది సమన్వయంతో ఈ పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, ఈ పథకం ద్వారా ఎంతోమంది నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయని అధికారులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.



## ఎం ఎం టి ఎస్ రైల్వే విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి పింగల్ రెడ్డి





యాదాద్రి భువనగిరి అక్షర కలం

బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఎం ఎం టి ఎస్ రైల్వే లైన్ విస్తరణలో బాగంగా ఇండ్లు కోల్పోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు బాదితులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి పింగల్ రెడ్డి మాట్లాడుతూ ఎం ఎం టి ఎస్ విస్తరణలో రైల్వే అధికారులు స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజల ఇండ్ల దగ్గర గతంలో 12 మీటర్ల పరిధి వరకు గుర్తుంచి మార్కింగ్ ఇవ్వడం జరిగిందని, మళ్ళీ ఇపుడు కొత్తగా 30 మీటర్ల వరకు మార్కింగ్ ఇవ్వడంతో అధికంగా నష్టపోతున్న కుటుంబాల సంఖ్య పెరిగి (దాదాపు 80 కుటుంబాలు) ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులు అయ్యే అవకాశం ఏర్పడిందని ఆయన అన్నారు. రైల్వే అదికారులు గతంలో నిర్ణయించిన 12 మీటర్ల మార్కింగ్ లైన్ ను మాత్రమే అధికారకంగా ప్రకటించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇండ్లు కోల్పోయిన ప్రజలకు మార్కెట్ విలువను ప్రామాణికంగా తీసుకుని నష్టపరిహారం చెల్లించాలని లేదా , ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మాదిరిగా ఇండ్లు కోల్పోయిన వారికి, వేరే చోట నూతన గృహాలను నిర్మించి రైల్వే డిపార్టుమెంటు ఇచ్చేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచి పంజాల శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి , ఉపసర్పంచి గోలి నర్సింహరెడ్డి , రాగీర్ శ్యాం , కట్ట ప్రభాకర్ , రొడ్డ శ్రీను, పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ మోయిన్, తుమ్మల నరసింహ రెడ్డి , కాసుల అజయ్ కుమార్, నరసింహ, విశ్వం , పొట్ట శరత్ , పొట్ట నరేశ్, వోవలదాస్ సంతోశ్, కట్ట సంతోశ్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చిట్యాలలో మిన్నంటిన బిఆర్ఎస్ రజతోత్సవ సంబరాలు

అక్షర కలం ; ?చిట్యాల,



తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఆవిర్భవించిన భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 25వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభసందర్భంగా సోమవారం చిట్యాల మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఆగు అశోక్ ఆధ్వర్యం లో మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అన్ని రంగాల్లో విఫలమైందని విమర్శించారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్, నేడు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చేపూరి రవీందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, కూరెల్ల లింగస్వామి పాల్గొని ప్రసంగించారు. అలాగే కౌన్సిలర్లు ఎస్.కె షబానా అజీముద్దీన్, నిమ్మనగోటి శ్రీను, మారగోని రమేష్, భూలుగూరి సైదులు, వెంపాల వెంకన్న మరియు పార్టీ ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్‌కు వినతి

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్ వి కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, జిక్కి నగేష్ లు మాట్లాడుతూ గడిచిన 28 నెలలుగా రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇవ్వడం లేదని వారన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద మధ్య తరగతి విద్యార్థులకు సకాలంలో ప్రభుత్వం స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేయక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాల నుంచి ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలల అధ్యాపకుల, సిబ్బంది జీతాలు ఇవ్వలేక అద్దె





భవనాల అద్దె చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు రాకెలా రమేష్ యాదవ్, భువనగిరి మండల అధ్యక్షులు కంకల మహేష్, ఉపాధ్యక్షులు ఏర్పుల అరవింద్, బీబీనగర్ మండల అధ్యక్షులు పచిమట్ల వంశీ గౌడ్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు ఒగ్గు మల్లేష్, గంగాదేవి శివ, గంజేపెల్లి మహేష్, అంకిరెడ్డి శ్రావణ్ , కూరెళ్ళ మణికుమార్, సిద్దేశ్వర్ పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లోనే ఆడబిడ్డకు జన్మనిచ్చిన వలస కూలీ..

ఎండలో 2 కిలోమీటర్లు మోసుకెళ్లిన '108' సిబ్బందికి ప్రశంసలు





**అక్షర కలం : నార్కెట్‌పల్లి**

మానవత్వానికి నిలువెత్తు రూపంగా నిలిచారు '108' సిబ్బంది. నిండు గర్భిణి ప్రాణాలను కాపాడటమే కాకుండా, సరైన దారి లేని చోట ఆమెను కిలోమీటర్ల మేర మోసుకెళ్లి సమయస్ఫూర్తిని చాటుకున్నారు. నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే ?మహారాష్ట్రకు చెందిన రోషిణి (20) అనే మహిళ తన కుటుంబంతో కలిసి అమ్మనబోలు గ్రామంలోని ఒక ఇటుకబట్టీలో కూలీగా పనిచేస్తోంది. సోమవారం ఆమెకు పురిటినొప్పులు రావడంతో తోటి కూలీలు శాలిగౌరారం '108' అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అయితే, ఇటుకబట్టీ ఉన్న ప్రాంతానికి అంబులెన్స్ వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం లేదు. గర్భిణి పరిస్థితి విషమంగా ఉండటంతో పైలెట్ సమీర్, ఈఎన్టీ హేమంత్ వెనకడుగు వేయలేదు. అంబులెన్స్‌ను ప్రధాన రహదారిపైనే నిలిపివేసి, సుమారు 2 కిలోమీటర్ల దూరం మండుటెండలో 'స్కూప్ స్ట్రెచర్' పై రోషిణిని మోసుకుంటూ అంబులెన్స్ వద్దకు తీసుకొచ్చారు.జ?బాధిత మహిళను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే నొప్పులు అధికమయ్యాయి. ఆసుపత్రికి చేరేలోపే పరిస్థితి తీవ్రతను గమనించిన ఈఎన్టీ హేమంత్, అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. రోషిణి ఒక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని, మెరుగైన చికిత్స కోసం వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించామని సిబ్బంది తెలిపారు.

# ఆన్లైన్ రుణ యాప్ వేధింపులు..

నిరంతర ఫోన్ కాల్స్‌తో మానసిక ఒత్తిడికి గురై వ్యక్తి మృతి..



**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ**

ఆన్లైన్ మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపులు ఒకరి ప్రాణాన్ని బలిగొన్న ఘటన నాగార్జునసాగర్ పరిధిలోని పాల్తి తండ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పాల్తీ తండ గ్రామానికి చెందిన బాలాజీ (38) కొద్ది రోజుల క్రితం ఆన్లైన్ మైక్రో ఫైనాన్స్ సంస్థ ద్వారా రుణ సౌకర్యాన్ని పొందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రుణ చెల్లింపుల విషయంలో ఆ సంస్థ ప్రతినిధులు అతనికి ప్రతిరోజూ పదేపదే ఫోన్ కాల్స్ చేస్తూ తీవ్రంగా ఒత్తిడి తెచ్చినట్లు వారు ఆరోపించారు. ఈ నిరంతర వేధింపుల కారణంగా బాలాజీ తీవ్రమైన మానసిక ఆందోళనకు గురైనట్లు సోమవారం కూడా చెల్లింపుల కోసం వరుసగా కాల్స్ రావడంతో అతను ఒక్కసారిగా అస్వస్థతకు గురై గుండెపోటుతో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందినట్లు వెల్లడించారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురైన మృతుని బంధువులు విజయపురి నార్త్ పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహంతో ధర్నా చేపట్టారు. దీనివల్ల కొంతసేపు వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను శాంతింపజేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం ట్రాఫిక్ యథావిధిగా కొనసాగింది.ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసిన కోదండరాం కు శుభాకాంక్షలు తెలిపిన మెరుగు శ్రీనివాస్ :

**హైదరాబాద్ : ఏప్రిల్ 27, ( అక్షర కలం న్యూస్ ):**

ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫేసర్ కోదండరాం గారికి టిజేఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ పుష్ప గుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. విరితో పాటు గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు గుండెల్ని రవీందర్ యాదవ్ బీసీ నాయకులు గడ్డం శంకర్ యువ నాయకులు మహేష్ కుమార్ మరియు కుమార్ ఇతరులకు పాల్గొనడం జరిగింది.



# నందికొండలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ..

## పార్టీ జెండాను ఆవిష్కరించిన ఉద్యమకారుడు మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి..

**అక్షర కలం నాగార్జున సాగర్ / నందికొండ**



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ తెలంగాణ ఉద్యమకారుడు హీరేకర్ రమేష్ జి స్థానిక మెయిన్ బజార్ లోని 5వ వార్డులో పార్టీ జెండాను స్థానిక బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా జలదృశ్యంలో పురుడు పోసుకున్న భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 2001 ఏప్రిల్ 27న కే చంద్రశేఖర రావు నాయకత్వంలో ప్రారంభమైన ఈ ప్రస్థానం 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాకారం చేసుకుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో మిషన్ భగీరథ కాలేశ్వరం రైతుబంధు వంటి పథకాలతో దేశం దృష్టినే ఆకర్షించిందని, తమ అధినేత కెసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ నే తెలంగాణ ప్రజల అస్తిత్వానికి ఆత్మగౌరవానికి శ్రీరామరక్ష అని అన్నారు. రాబోయే రోజుల్లో తమ అధినేత కే చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో 6వ వార్డు ఇన్చార్జ్ చంద్రమౌళి నాయక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు, పైలాన్ కాలనీ 8వ వార్డులో స్థానిక కౌన్సిలర్ నకిరేకంటి రమణ సైదులు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా నకిరేకంటే సైదులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారిందని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తిరిగి ఆంధ్ర పాలకుల చేతిలో పెట్టడానికి సన్నాహకాలు జరుగుతున్నాయని అన్నారు, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తమ అధినేత కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. పైలాన్ బైపాస్ లో 7వ వార్డు ఇంచార్జ్ మైనార్టీ నాయకులు సయ్యద్ ముక్సుద్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం మైనార్టీ నాయకులు మక్సూద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ 1వ వార్డు ఇన్చార్జి పమ్మి జనార్దన్ రెడ్డి 2వ వార్డు ఇన్చార్జ్ మహమ్మద్ గని, 4వ వార్డు ఇన్చార్జి విజయ్, 6వ వార్డు ఇన్చార్జి చంద్రమౌళి నాయక్, 9వ వార్డు ఇన్చార్జ్ బత్తుల శేఖర్ బాబు, 10వ వార్డు ఇన్చార్జి కోడా విజయ్, 12వ వార్డు ఇంచార్జ్ మంజుశ్రీ ,పార్టీ సీనియర్ నాయకులు కోట్ల సైదులు, శేఖరా చారి,లక్ష్మణ్ నాయక్, యూత్ నాయకులు అర్జున్ నాయక్, శివ, నజీర్, అస్గర్, సుధాకర్ ,పిట్ట సైదులు, దేశ్య నాయక్, గుడిసె రాజు, కోదండరాం, లలిత ,సుశీల, నజీర్, రఫీ, జిలాని, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి



**గద్వాల్ అక్షర కలం**

భారత సంస్కృతిలో గోవు పవిత్ర ప్రతీక, ధార్మిక ప్రాధాన్యం కలిగిన జంతువుగా భావిస్తారు. గోవులు పాలు, ఎరువు (గోమయం), జీవాంత్య (గోమూత్రం), గోశాల ద్వారా ఆర్థికంగా, పర్యావరణ పరంగా దేశానికి ప్రయోజనం చేకూరుస్తాయి. గోవధ, గోవుల అక్రమ రవాణా వంటి సమస్యలను జాతీయ స్థాయి చట్టంతో కఠినంగా నియంత్రించాలనే ఉద్దేశంతో స్వామీజీలు, స్వచ్ఛంద సంస్థలు, గోసమ్మాన్ సంఘాలు గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తాసిల్దారుకు గో సమ్మాన్ వినతి పత్రం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సమర్పించడం జరినది. దేశమంతటా గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి. జై గోమాత ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యదర్శి శ్రీకాంత్ భజరంగ్ దళ్ సంయోజక్ తిరుపతి మనీ విశ్వం కంప్యూటర్ సెంటర్ అధినేత పత్తి శ్రీహరి గద్వాల్ ప్రఖండ అధ్యక్షులు ముత్యాల నాగరాజు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి సహకార దర్శి జనార్ధన సత్సంగ్ ప్రముఖు బ్రహ్మేశ్వర్ రెడ్డి, గంజిపేట శేఖర్, వెంకటేష్,బజరంగ్ భాస్కర్, వాసు తదితర హిందూ బంధువులు పాల్గొని వినతి పత్రము తాసిల్దార్ కార్యాలయంలో సమర్పించారు

# మారబోయిన మధుసూదన్ మృతికి సిపిఎం సంతాపం

**అక్షరకలం నల్గొండ**

మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చీఫ్ పిఆర్ఓ మారబోయిన మధుసూదన్ హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో గుండెపోటు మరణించడం బాధాకరమని సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికారు మల్లేశం, నారి ఐలయ్య, వి వెంకటేశ్వర్లు, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, ప్రభావతి, సిహెచ్ లక్ష్మీనారాయణ సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలలో జిల్లా బ్యూరో రిపోర్టర్ గా అనేక జిల్లాల్లో పనిచేశారు. మధుగారు చిన్ననాటి నుండి విద్యార్థి ఉద్యమంలో మిర్యాలగూడ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా పనిచేశారు. ఆయనకు ఏ పని అప్పజెప్పిన బాధ్యతగా చేసేవారని గుర్తు చేసుకున్నారు. అనేక సమస్యలను కథనాలుగా రాసి పరిష్కరించే విధంగా చూశారని పేర్కొన్నారు. ఆయన మరణం కుటుంబానికి తీరని లోటని అన్నారు. మధు కి మరోసారి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.



# లారీ ఢీకొని యువకుడి మృతి

**అక్షర కలం ?నార్కట్‌పల్లి**



నార్కెట్ పల్లి మండల పరిధిలోని మహదేవ్ హోటల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఇంద్రకంటి శివకృష్ణ (24) ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి సుమారు 11:40 గంటల సమయంలో తన బైక్‌పై ఎల్లారెడ్డిగూడెం నుండి నార్కట్‌పల్లికి వెళు ్తండగా, వెనుక నుండి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ?ఈ ప్రమాదంలో శివకృష్ణకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి యాదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్సై పి. విష్ణుమూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా చెన్న స్వాతి నియామకం

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



భువనగిరి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా భువనగిరి పట్టణానికి చెందిన చెన్న స్వాతి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు చెన్న స్వాతి మహేష్, నాకోటి నగేష్, చీమల రాజు, ఏలే భువనేశ్వరిశివ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కుశంగల ఎల్లమ్మ రాజులు బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ఎన్నికైన చెన్న స్వాతి ని ఘనంగా సన్మానించారు.

## కన్నకొడుకు పట్టించుకోవడం లేదు.. మా భూమి మాకు ఇప్పించండి

**ప్రజావాణిలో వృద్ధ దంపతుల ఫిర్యాదు**

**అక్షర కలం : చిట్యాల,**

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ఏనుగు బాల్‌రెడ్డి (86), సత్తమ్మ (70) దంపతులు తమ పోషణ బాధ్యతను కుమారుడు నిర్వర్తించడం లేదని ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్‌ను ఆశ్రయించారు. తమకు ఉన్న ఐదెకరాల వ్యవసాయ భూమిని తమ రెండో కుమారుడి పేరునకు రిజిస్ట్రేషన్ చేపించుకొని ప్రస్తుతం తమను పట్టించుకోవడం లేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. వృద్ధ దంపతులకు ఇద్దరు కుమారులు ఉండగా, సర్వే నెంబర్లు 170, 203లో ఉన్న ఐదు ఎకరాల మూడు గుంటల వ్యవసాయ భూమిని రెండో కుమారుడు ఇంద్రారెడ్డి బ్యాంకు రుణం కోసం అంటూ చెప్పి గతంలో గిఫ్ట్ డీడ్ ద్వారా తన పేరుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అనంతరం తల్లిదండ్రుల పోషణ బాధ్యత తీసుకుంటానని హామీ ఇవ్వడంతో కోర్టులో వేసిన కేసును 2024లో ఉపసంహరించుకున్నట్లు ఆ వృద్ధ దంపతులు తెలిపారు. అయితే, ఆ తర్వాత కూడా తమను కుమారుడు పట్టించుకోవడం లేదని, రోజువారీ అవసరాలు కూడా తీర్చడంలో నిర్లక్ష్యం చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కుమారుడి పేరిట ఉన్న భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి తిరిగి తమ పేరునకు మార్చాలని కలెక్టర్‌ను వారు కోరారు.



# ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టి.ఎస్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం జిల్లా కలెక్టర్ గా దివాకర టి.ఎస్. బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దివాకర టి.ఎస్. ( ఒఅఋఝఋుఖీఝ ౯.ం. ) ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ను అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ పద్మశ్రీ, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ గారికి పుష్పగుచ్ఛం అందజేత



**అక్షర కలం/ ప్రత్యేక ప్రతినిధి :**

బీఆర్ఎస్ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్ లో జరిగిన సమావేశానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు విచ్చేయగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు



**అక్షర కలం/ ఖమ్మం నగరం :**

ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన దివాకర్ టి ఎస్ ను కలెక్టరేట్ లో టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.
జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి గోపాల్ రావు, వినాయక రావు, తదితరులు ఉన్నారు.

# తాళం వేసిన ఇళ్లే లక్ష్యం.. రాత్రులు దొంగతనం

**దొంగ అరెస్టు... బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనంకారేపల్లి ఎస్సై గోపి**

**అక్షర కలం/ కారేపల్లి:**



రాత్రుల్లో తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను సిసిఎస్, కారేపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై గోపి తెలిపారు. నిందితుడు నుండి నుంచి సుమారు మూడు తులాల బంగారు, 20 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం కారేపల్లి ఎస్సై వెల్లడించిన వివరాల ప్రకారం ఖమ్మం ఖిల్లా బజార్ నివాసి అయిన యండి.మతిన్ ఆరు కేసుల్లో ప్రధాన నిందుతుడని, కారేపల్లి పోలీస్ స్టేషన్ లో మూడు చోరి కేసులు నమోదు కాగా మధిర, బోనకల్, పెద్దపల్లి జిల్లాలో ఒక్కొక్క కేసు నమోదు అయినట్లు తెలిపారు. ఆయా కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేసి నిందితుడిని ఈరోజు కారేపల్లి ఆటో స్టాండ్ వద్ద గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌ను సోమవారం జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అడిషనల్ కలెక్టర్ పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆయా అధికారులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల మొక్కలు, నోటుబుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి , ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.





# పరిశుభ్రమైన నగరంగా ఖమ్మం ఆదర్శంగా నిలిచేలా చర్యలు..

**. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**విస్తృతమైన రోడ్లు, 24 గంటల విద్యుత్, సరిపడా త్రాగునీరు**

**రోడ్లు, డ్రైనేజీ, కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**నగరంలోని 16వ డివిజన్ లో కలెక్టర్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

సౌకర్యవంతమైన రోడ్డులు, ప్రజలకు మెరుగైన జీవన వసతులతో పరిశుభ్రమైన నగరంగా ఖమ్మం ఆదర్శంగా నిలిచే విధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సోమవారం ఖమ్మం నగర కార్పొరేషన్ 16వ డివిజన్ ధ్వసంలాపురం లో ఒక కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సిసిరోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, సరిపడా తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ తో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో





ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఖమ్మంకు పలు నేషనల్ హైవేలు అదుబాటులోకి వచ్చాయని, రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, నగరానికి ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కార మవుతాయని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఖమ్మం నగరాన్ని నాలుగు వైపులా సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్‌కు నిధులు కేటాయిస్తూ సమాన అభివృద్ధిని సాధిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు ఉన్నారని, ప్రజల అభ్యర్థన మేరకు అభివృద్ధి పనులు మంజూరు చేస్తున్నారని వారి అమలు అధికారులుగా వేగవంతం చేస్తామని అన్నారు. నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రులు ఎవరినీ నొప్పించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. యూజీడీ పనులు, అధునికంగా వ్యవసాయ మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఖమ్మం నగరం ఆదర్శ నగరంగా మారుతుందని, మంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ మార్గదర్శకత్వం లో నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారుల విస్తరణ పనులు, అన్ని డివిజన్లలో రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఆనతరం ద్వసంలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి నేషనల్ హైవే పై మున్నేరు రైల్వే బ్రిడ్జ్ వద్ద వంతన, ఖమ్మం కు ఎంట్రీ, ఎగ్జిట్ ప్లాయింట్ పనులను కలెక్టర్ దివాకర్ టి.ఎస్ తో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. పనులు వేగ వంతంగా చేపట్టి రహదారులకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డివిజన్ కార్పోరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సిగ్నల్ కష్టాలకు చెక్..

**ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సరికొత్త లక్ష్యం**

**మారుమూల పల్లెల్లో నెట్‌వర్క్ విప్లవానికి నాంది**

**కేంద్ర టెలికాం శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి**

**మూడు జిల్లాల్లో 25 కొత్త బీఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు ప్రతిపాదన**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో దశాబ్దాలుగా వేధిస్తున్న మొబైల్ నెట్‌వర్క్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఖమ్మం ఎంపీ, కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీ సభ్యులైన రామసహాయం రఘురాం రెడ్డి నడుం బిగించారు. 'డిజిటల్ ఇండియా'లో భాగంగా ప్రతి పల్లెకు హై-స్పీడ్ ఇంటర్నెట్ చేరాలనే లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా 25 కొత్త



బీఎస్ఎన్ఎల్ (4+/5+) టవర్లను మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర టెలికాం కార్యదర్శి అమిత్ అగర్వాల్ ను సోమవారం ఢిల్లీ లో కలిసి విన్నవించారు. ఈ మేరకు అవసరమైన ప్రాంతాల పూర్తి వివరాలతో కూడిన నివేదికను కేంద్రానికి అందజేశారు.

**మారుమూల పల్లెల్లో కమ్యూనికేషన్ కరువు**

నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాలు, ఎల్‌డబ్ల్యూఈ (మావోయిస్టు ప్రభావిత) ప్రాంతాలు మరియు సరిహద్దు గ్రామాల్లో సెల్‌ఫోన్ సిగ్నల్స్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ప్రభుత్వ సేవలు పొందే సామాన్యులకు ఈ నెట్‌వర్క్ సమస్య పెద్ద అడ్డంకిగా మారిందని వివరించారు. ఆయా ప్రాంతాల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో ఉంచుకుని, తక్షణమే టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

**25 గ్రామాల్లో కొత్త టవర్ల కోసం ప్రతిపాదన**

నియోజకవర్గ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మంతో పాటు సరిహద్దు జిల్లా అయిన మహబూబాబాద్ ను కలిపుకొని మొత్తం 25 సమస్యాత్మక ప్రాంతాల జాబితాను ఎంపీ అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అశ్వారావుపేట మండలంలోని కొత్త కన్నాయిగూడెం, కాంట్లం, చెన్నపురం, పాల్వంచ మండలంలోని మందారికాలపాడు, కారేగట్టు, సారెకల్లు, మొండికట్ట, రెడ్డిగూడెం, ములకలపల్లి మండలంలోని పాత గుండాలపాడు, గండిప్రోలు గ్రామాల్లో టవర్లు అవసరమని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా: ఖమ్మం రూరల్ (కస్నా తండా), మధిర (నిధానపురం), ముదిగొండ (పమ్మి), కల్లూరు (వెన్నవల్లి), బోనకల్ (గోవిందాపురం ఎల్), ఎన్కూర్ (జన్నారం), వైరా (రెబ్బవరం), చింతకాని (నేరడ), రఘునాథపాలెం (పంగిడి), పెనుబల్లి (టేకులపల్లి) ప్రాంతాలను ప్రతిపాదించారు. మహబూబాబాద్ జిల్లా: బయ్యారం మండలంలోని మిర్యాలపెంట, కొయ్యగూడెం, తిమ్మపురం, వెంకటాపురం, జగత్రావుపేట గ్రామాల్లో నెట్‌వర్క్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ ప్రాంతాల్లో 4జీ, 5జీ సేవలు అందుబాటులోకి వస్తే గిరిజన, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బాటలు పడతాయని ఎంపీ రఘురాం రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన టెలికాం కార్యదర్శి... రాష్ట్ర టెలికాం అడిషనల్ డీజీతో మాట్లాడి ఎంపీ సూచించిన 25 టవర్ల ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# నీట్ (యూజీ)-2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

జిల్లాలో నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 ప్రవేశ పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 3వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో మొత్తం 2,772 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఇందుకోసం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులను ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియల దృష్ట్యా అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు పైన తప్పనిసరిగా ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అతికించుకోవాలని, అదనంగా మరో పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో పాటు తాజా ఫోటో ఉన్న ఐడీ ప్రూఫ్‌ను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పర్సులు, వాచ్‌లు, బెల్ట్‌లు, చైన్స్, ఇయర్ రింగ్స్, బ్యాంగిల్స్, రింగ్ తదితర ఆభరణాలు వంటి వస్తువులు అనుమతించబడవని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని,



ప్రశ్నాపత్రాల రవాణా మరియు పరీక్ష అనంతరం జవాబు పత్రాల భద్రత కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. పరీక్షా రోజున విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలు ఉండేలా చూడాలని తెలిపారు. ఈ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, సంబంధిత శాఖల అధికారులు, సెంటర్ సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, డీఎంహెచ్ఓ, మున్సిపల్ కమిషనర్, ఆర్టీఓ, ఆర్టీసీ, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ధన్వాడలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ: పార్టీ ఐక్యత ప్రదర్శన



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,27)

ధన్వాడ, ఏప్రిల్ 27: మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర స్థాయి పార్టీ పిలుపు అనుసరించి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ధన్వాడ గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 27-04-2026 (సోమవారం) ఈ ఉత్సవాత్మక కార్యక్రమం పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది. పార్టీ అధినేత ఎస్ఆర్ రెడ్డి నేతృత్వంలో, పార్టీ ముఖ్య నేతలు, తెలంగాణ అమరవీరుల కీర్తులతో పాటు పార్టీ జెండాను గొప్ప ఘాటుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ లక్ష్యాలు, తెలంగాణ ప్రజల సంక్షేమం, పార్టీ ఐక్యతపై చర్చించారు. ధన్వాడ మండల పరిధిలోని అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమానికి ఆకట్టుకున్న వాతావరణం నెలకొంది. కార్యక్రమం ముగింపున పార్టీ స్థానిక సమస్యల పరిష్కారం, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై డిమాండ్లు లేవనెత్తారు. ఈ ఆవిష్కరణ బీఆర్ఎస్ పార్టీ మండల స్థాయిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# మహనీయుల జాతరలో డీసీసీ ఘన నివాళులు






మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27. అక్షర కలం :

హన్వాడ మండలంలో నిర్వహించిన మహనీయుల జాతర ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన రిజర్వేషన్ వ్యవస్థ ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కీలకమని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన ఈ హక్కులు సామాజిక న్యాయం సాధనకు ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. అంబేద్కర్ కృషి ఫలితంగానే ఈ వ్యవస్థ అమల్లోకి వచ్చిందని, దాని ద్వారా వెనుకబడిన వర్గాలు విద్యా, ఉద్యోగ రంగాల్లో ముందడుగు వేస్తున్నాయని చెప్పారు. రిజర్వేషన్లను కొనసాగిస్తూ మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే సేవలను స్మరించుకుంటూ, ఆయన సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని కొనియాడారు. పేదలు, దళితులు, మహిళల విద్యాభివృద్ధికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యకు పునాది వేసిన మహనీయుడిగా ఆయనను అభివర్ణించారు. సమాజంలో అసమానతలను తొలగించి సమాన హక్కులు అందరికీ చేరేలా ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. ప్రొఫెసర్ కాశీం, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, బెక్కం జనార్ధన్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, 57వ కార్పొరేటర్ ఎం.పీ. ప్రవీణ్ కుమార్, బూరెమోని చందు యాదవ్, సర్పంచులు, హన్వాడ మండల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల సాయంతో చాకచక్యంగా స్పందించిన ట్రాఫిక్ పోలీసులు

## తప్పిపోయిన బ్యాగ్‌ను యజమానికి క్షేమంగా అప్పగింత

మహబూబ్‌నగర్. ఏప్రిల్ 27.అక్షర కలం : ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందిస్తున్న మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు మరోసారి తమ సమర్థతను చాటుకున్నారు. సీసీ కెమెరాల సహాయంతో తప్పిపోయిన బ్యాగ్‌ను గుర్తించి, అందులోని నగదు, పత్రాలతో సహా యజమానికి సురక్షితంగా అప్పగించి ప్రశంసలు అందుకున్నారు. సోమవారం ఉదయం సీసీ కొండ మండలానికి చెందిన జి. రాజు వైద్య చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ పట్టణానికి వచ్చాడు. ఎర్ర సత్యం చౌరస్తా వద్ద ఆటోలో ఎక్కి రాజేంద్రనగర్ ప్రాంతంలో దిగిన అనంతరం, తన బ్యాగ్ ఆటోలోనే మరిచిపోయినట్లు గుర్తించాడు. ఆ బ్యాగ్‌లో రూ.5,000 నగదు తో పాటు ముఖ్యమైన పత్రాలు ఉండటంతో ఆందోళనకు గురయ్యాడు. ఈ విషయాన్ని వెంటనే ట్రాఫిక్ పోలీసులకు తెలియజేయగా, వారు ఆలస్యం చేయకుండా సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి, ఁతీ. ౢూ చీశీ.708 ఆటోను గుర్తించారు. అనంతరం ఆటో డ్రైవర్ రాజు నాయక్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. తరువాత ఆ బ్యాగ్‌ను అందులో ఉన్న నగదు, పత్రాలతో సహా బాధితుడు జి. రాజుకు క్షేమంగా అప్పగించారు. ఈ ఘటనపై సంతోషం వ్యక్తం చేసిన బాధితుడు ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరిత స్పందనతో బాధితునికి న్యాయం చేసిన మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులను జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ అభినందించారు. పోలీసులు ఇలాగే ప్రజలకు సేవలు అందించాలని ఆమె ఆకాంక్షించారు.




# ప్రజావాణిలో ప్రజా సమస్యలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి

మహబూబ్ నగర్. ఏప్రిల్ 27.అక్షర కలం, :





జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగుతోంది. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ స్వయంగా హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. భూమి వివాదాలు, కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, మహిళల భద్రత, ఆర్థిక సమస్యలు వంటి పలు అంశాలపై ఫిర్యాదులు అందాయి. ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా సున్నితమైన కేసుల్లో ఆలస్యం చేయకుండా బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటించాలని, ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చోటుచేసుకోకుండా సమయపాలనతో పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా ఉన్నతాధికారులను కలిసే అవకాశం లభిస్తోందని, ఎవరైనా తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయవచ్చని ఎస్పీ తెలిపారు. ప్రతి ఫిర్యాదుకు సముచిత స్పందన ఇవ్వడం పోలీస్ శాఖ ధర్మమని, సమస్యల వేగవంతమైన పరిష్కారంతో ప్రజలలో విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను ఉద్దేశించి, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని ఎస్పీ డి.జానకి ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్రానికి రక్షకుడు బాపు కెసిఆర్!!



అక్షర కలం తిరుమలగిరి సాగర్

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య జండా ఆవిష్కరణ చేసిన మాత్రంపిడిగం నాగయ్య జండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవం నిలబడలన్న తెలంగాణ ప్రజలు సుఖపడాలన్న బాపు కేసీఆర్ గారి నాయకత్వం తప్ప ఏ రాజకీయ పార్టీ ఏ నాయకుల వల్ల తెలంగాణ అస్తిత్వం అందరం కెసిఆర్ గారి నాయకత్వాన్ని బలపరిచి తెలంగాణ అభివృద్ధికి కాపాడువాల్సిన అవసరం ఉన్నది అని ఆయన అన్నారు తెలంగాణ పయనాల తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం ఏర్పడింది బిఆర్ఎస్ పార్టీ అని ఆ పార్టీకి అందరం బలోపేతం చేయాలని ఆమేరకు అందరం పనిచేయాలని కోరారు కార్యక్రమంలో ఎల్లాపురం సర్పంచ్ రావులపాటి రాజు మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్ మాజీ సర్పంచ్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు నాగేండ్ల వెంకటరెడ్డి నాయకులు శాగం కోటిరెడ్డి నర్సింగ్ వెంకన్న వీరబోయిన మల్లికార్జున్ మాజీ సర్పంచ్ కంసాని పురుషోత్తం అంగోత్ పకిరా ఆవుల రామలింగయ్య అనుముల జీవన్ ఆంగోత్ వల్లపు ఎల్లయ్య పాతనబోయిన వనమాలు చెన్నేబోయిన లక్ష్మయ్య కొచ్చర్ల కోటి శాగం నారాయణరెడ్డి బొడ్డు రాజు పాతనబోయిన చంద్రయ్య జటావత్ రతన్ జటావత్ శీను కొచ్చర్ల పాల్గొన్నారు.

# ఇల్లందులో ఎరువుల వ్యాపారుల బంద్.

అక్షర కలం,/ ఇల్లందు.




ఇల్లెందు మండలంలోని ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అసోసియేషన్ పిలుపుమేరకు సోమవారం సంపూర్ణ బంధు పాటించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నాళ్ల సోమసుందర్,మండల అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ..ఫెర్టిలైజర్ కంపెనీలు డీలర్ల పై అదనపు భారాన్ని మోపుతున్నాయని కంపెనీలు డీలర్లకు ఇచ్చే సామానుకు లింకు ప్రొడక్టులు ముడి పెడుతున్నాయని అదేవిధంగా రవాణా చార్జీలు అదనంగా మోపుతున్నారని డీలర్లకు కమిషన్ పెంచడం లేదని అందువలన బంధు పాటిస్తున్నామని తెలిపారు.ఈ విషయంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి తమకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో డీలర్లు నారాయణదాసు లాహోటి,ఆంజనేయులు,ఉపేందర్,పవన్ లోయ,మెట్ల కృష్ణ,రాజేష్,యుగేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ..ఫెర్టిలైజర్ కంపెనీలు డీలర్ల పై అదనపు భారాన్ని మోపుతున్నాయని కంపెనీలు డీలర్లకు ఇచ్చే సామానుకు లింకు ప్రొడక్టులు ముడి పెడుతున్నాయని అదేవిధంగా రవాణా చార్జీలు అదనంగా మోపుతున్నారని డీలర్లకు కమిషన్ పెంచడం లేదని అందువలన బంధు పాటిస్తున్నామని తెలిపారు.ఈ విషయంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి తమకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో డీలర్లు నారాయణదాసు లాహోటి,ఆంజనేయులు,ఉపేందర్,పవన్ లోయ,మెట్ల కృష్ణ,రాజేష్,యుగేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధ దత్తతతో ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

గద్వాల్ అక్షర కలం

సమాజంలో కొంతమంది శిశువులను కొనుగోలు చేయడం, అమ్మడం వంటి చర్యలతో శిక్షలు అనుభవించాల్సి వస్తుందని, చట్టబద్ధ దత్తతతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పిల్లల భద్రత, సంరక్షణ మరియు దత్తత సేవలపై అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన "అడాప్షన్ హెల్ప్ డెస్క్"ను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అనాథ, నిరాధార మరియు సంరక్షణ అవసరమున్న పిల్లలకు సురక్షితమైన కుటుంబ వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు అందించడంలో సమాజం భాగస్వామ్యం కావాలన్నారు. అడాప్షన్ హెల్ప్ డెస్క్ ద్వారా దత్తతకు సంబంధించిన పూర్తి సమాచారం, అవసరమైన పత్రాలు, అర్హత ప్రమాణాలు మరియు దరఖాస్తు విధానం గురించి ప్రజలకు మార్గదర్శకత్వం ఇవ్వబడుతుందన్నారు. దత్తత కోరుకునే దంపతులు లేదా వ్యక్తులు తప్పనిసరిగా ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ లిఞఞ.ఎఅంంఆశీఅజుఖ్యిఖ్రీ.ఖు.స్త్రశీజ.అఅ లో లాగిన్ అయి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సరైన ప్రక్రియను అనుసరించడం ద్వారా పారదర్శకంగా మరియు వేగవంతంగా దత్తత సేవలు పొందవచ్చని తెలిపారు. దత్తత ప్రక్రియ పూర్తయిన తరువాత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పిల్లలను దత్తతకు అప్పగించడం మరియు చట్టబద్ధమైన దత్తత సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం గద్వాలలోని బాల రక్ష భవన్ లో సంప్రదించాలని సూచించారు. ఈ హెల్ప్ డెస్క్ ద్వారా పిల్లల భద్రత, సంక్షేమం మరియు దత్తత సేవలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయబడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా వెబ్సైట్ లో ఎలా దరఖాస్తు చేసుకోవాలో సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు . అనంతరం అడాప్షన్ నిబంధనలపై ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీవో ముషాహిదా బేగం, డీఈవో విజయలక్ష్మి, ఆర్అండ్బీ ఈఈ ప్రగతి, మిషన్ భగీరథ ఈఈ (ఇంట్రా) శ్రీధర్‌రెడ్డి, సీడీపీవో దీప్తి, డీసీపీవో నరసింహ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సంకల్పం ఉంటే సాధించనిదంటూ ఏదీ లేదు..జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక

. (అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,27)





సంకల్పం ఉంటే సాధించనిదంటూ ఏదీ లేదని జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మిషన్ వాత్సల్య (పథకం) కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...చిన్న కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళు దేశంలో అత్యున్నత పదవులు పొందారని, విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కష్టపడి చదివితే మీరు కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు. సంకల్పం తీసుకున్నాక ఏ రోజు ఏం చేయాలనే ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. చదువును అశ్రద్ధ చేయవద్దని తెలిపారు. బాల సదనం ,చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ విద్యార్థులతో మాట్లాడి భవిష్యత్తులో ఎవరెవరు ఏం అవుతారని అడిగి తెలుసుకున్నారు. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ లో ఉంటూ 18 సంవత్సరాలు పూర్తయిన తర్వాత యువతకు మద్దతు గా ఆఫ్టర్ కేర్ పునరావాసం లో ముఖ్యమైన సహాయక రంగాలైన చదువు కొనసాగించడానికి సహాయం, నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ, ఉద్యోగం పొందేందుకు సహాయం, తాత్కాలిక నివాసం, మానసిక కౌన్సిలింగ్, మార్గదర్శకత్వంతో పాటు యువత స్వతంత్రంగా జీవించేందుకు సహాయం చేయు అంశాల గురించి జిల్లా కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. అనంతరం అనాథ పిల్లలకు డీ సీ పీ యూ స్టాఫ్ సహాయంతో తీసుకువచ్చిన జనన ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ , కుల ధృవీకరణ, బ్యాంకు ఖాతా పత్రాలను,చిల్డ్రన్ హోమ్ పిల్లలకు హెల్త్ ఇన్సూరెన్స్ (ఎబిహెచ్ఎ ) కార్డ్స్ ని కలెక్టర్ ప్రియాంక పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్/ డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, జిల్లా అధికారులు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి కరిష్మా,చైల్డ్ వెల్ఫేర్ అధికారి నర్సిములు, డీ సీ పీ యూ, చైల్డ్ హెల్ప్ లైన్ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మరికల్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం:




(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,27)

మరికల్, ఏప్రిల్ 27: మరికల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. జెండా ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు రాజవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య, పట్టణ అధ్యక్షులు, మూడో వార్డు మెంబర్ సురిటి చంద్రశేఖర్, కార్యదర్శి కృష్ణారెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ మతిన్, నరసింహులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ స్థానిక స్థాయిలో బలపడుతున్నట్టు సూచిస్తోంది. తాజా రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, బీఆర్స్ మరికల్ మండలంలో తన బలాలను కొనసాగిస్తూ, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. సీనియర్ నాయకుడు రాజవర్ధన్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ ఉత్సవం, మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య ఆధ్వర్యంలో విజయవంతమైంది. వార్డు మెంబర్ సురిటి చంద్రశేఖర్, కార్యదర్శి కృష్ణారెడ్డి వంటి స్థానిక నాయకుల పాల్గొనడం పార్టీలో ఐక్యత, స్థాయి స్థాయి సమన్వయాన్ని తెలియజేస్తోంది. మరికల్ మండలంలో బీఆర్ఎస్ గత ఎన్నికల్లో మంచి గుర్తింపు పొందినప్పటికీ, ఇటీవలి ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిక్యత సంపాదించింది. అయినా, ఈ దినోత్సవం ద్వారా పార్టీ భవిష్యత్ రాజకీయ వ్యూహాలకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ స్థాయి నాయకులు, కార్యకర్తల పెద్ద సంఖ్యలో పాల్గొనడం పార్టీ గ్రాస్‌రూట్ స్థాయి బలాన్ని చూపిస్తోంది. ఈ కార్యక్రమం స్థానికంగా బీఆర్ఎస్‌కు మరింత ఊపందుకునే అవకాశాన్ని కల్పిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా బీరప్ప బండారు ఉత్సవాలు..

(అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, ఏప్రిల్,27)



నారాయణపేట జిల్లా, ధన్వాడ మండలం యంనోనిపల్లి గ్రామంలో బుధవారం (ఏప్రిల్ 27, 2026) గోటూరు కులస్తుల బీరప్ప బండారు ఉత్సవం అపార భక్తిభావంతో ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామంలో దాదాపు 50 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఐదేళ్ల కొకసారి జరిగే ప్రసిద్ధ ఉత్సవం, గోటూరు బన్నేనోళ్ల కులస్తుల కుటుంబాలకు ప్రత్యేకమైనది. గ్రామంలోని ప్రాచీన శ్రీ బీరప్ప వారి పూజా కార్యక్రమాలు, బలి విధానాలుం 8 గంటలకు పూజారులు మల్లప్ప, రాజు, ఎల్లప్ప, చిన్న రాజప్పలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భారీ సంఖ్యలో గ్రామస్తులు, పొర్పు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు హాజరై, ప్రదక్షిణలు చేశారు. అనంతరం శాస్త్రోక్తంగా గొర్రెలు, మేకపోతులు బలిచ్చి, ఆచారాలు పూర్తి చేశారు. బండారు ఆచారం: కుటుంబ ఐక్యత ప్రతీకఉత్సవ ముఖ్య ఆకర్షణగా గోటూరు బన్నేనోళ్ల 33 కుటుంబాల కుర్వ కులస్తులపై పసుపు చల్లుకొని బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఒకరిపై ఒకరు బండారు చేశారు. ఇది కుటుంబ ఐక్యత, భక్తి, శుభకర ఆశీస్సుల ప్రతీకంగా పరిగణించబడుతుంది. ఈ ఆచారం దాదాపు మూడు గంటల పాటు జరిగి, గ్రామవాసుల మధ్య ఉత్సాహాన్ని రేకెత్తించింది.

### భోజనం, అతిథి సత్కారం

ఉదయం 11 గంటల తర్వాత అతిథులకు వారి ఇంట్లో ప్రత్యేక భోజనాలు ఏర్పాటు చేశారు. ఊరు పొర్కలు, పులిహోర, పొంగల్, పెసరట్టు వంటి సాంప్రదాయ వంటకాలతో సత్కారం చేశారు. ఈ ఉత్సవం గ్రామంలో ఐక్యతను పెంచి, సామాజిక సంబంధాలను మరింత బలోపేతం చేసింది. ప్రముఖుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయ్ నాగేష్, ఉపసర్పంచ్ సిద్దప్ప, ఆంజనేయులు వెంకట రాములు కావాలి శశిధర్ బి అశోక్ గౌడ్ మల్లప్ప గౌడ్ సిద్ధప్ప తదితర గ్రామస్తులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొని, ఉత్సవ విజయవంతం కావాలని ఆశీస్సులు కల్పించారు. ఈ ఉత్సవం యంనోనిపల్లి గ్రామ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది. భవిష్యత్‌లో కూడా ఇలాంటి ఆచారాలు కొనసాగాలని గ్రామవాసులు ఆకాంక్షిస్తున్నారు.

## ధన్వాడలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ: పార్టీ ఐక్యత ప్రదర్శన

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,27)

ధన్వాడ, ఏప్రిల్ 27: మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర స్థాయి పార్టీ పిలుపు అనుసరించి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ధన్వాడ గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 27-04-2026 (సోమవారం) ఈ ఉత్సవాత్మక కార్యక్రమం పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది. పార్టీ అధినేత ఎస్ఆర్ రెడ్డి నేతృత్వంలో, పార్టీ ముఖ్య నేతలు, తెలంగాణ అమరవీరుల కీర్తులతో పాటు పార్టీ జెండాను గొప్ప ఘాటుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ లక్ష్యాలు, తెలంగాణ ప్రజల సంక్షేమం, పార్టీ ఐక్యతపై



చర్చించారు. ధన్వాడ మండల పరిధిలోని అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమానికి ఆకట్టుకున్న వాతావరణం నెలకొంది. కార్యక్రమం ముగింపున పార్టీ స్థానిక సమస్యల పరిష్కారం, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై డిమాండ్లు లేవనెత్తారు. ఈ ఆవిష్కరణ బీఆర్ఎస్ పార్టీ మండల స్థాయిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ...

- నిరంతర పర్యవేక్షణ అవసరం...
- కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి.....
- ఇప్పటి వరకు 880. మంది రైతుల నుండి...
- 4270. 040 మెట్రిక్ టన్నులు కొనుగోలు....
- 38 మంది రైతులకు -42 లక్షల రూపాయలు ఎకౌంట్లో జమ....
- వేసవి జాగ్రత్త లు తీసుకోండి....
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....







మెదక్/ కొల్చారం ఏప్రిల్ 27(అక్షర క లం):-

జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం కలెక్టర్ ఆకస్మికం గా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్ఫాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరగాలని ఇప్పటి వరకు 880. మంది రైతుల నుండి 4270. 040 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని 38 మంది రైతులకు -42 లక్షల రూపాయలు ఎకౌంట్లోజమ చేసే మన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు మూడు దశల్లో టోకెన్ పద్దతి ని పెట్టడం జరిగిందని దీనిని ఆయా శాఖల అధికారులు త తప్పకుండ పాటించాలని తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తేమ శాతం వచ్చిన ధాన్యం వేగం గా కొనుగోలు అవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాలన్నారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా తగు లారీలను నిర్వాహకులు కేంద్రాలకు సరైన సమయం లో వచ్చేలా పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ సూచించారు. వేసవి ఎండల నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని ఇచ్చిన టోకెన్ ల ఆధారంగా కేంద్రాలకు రావాలన్నారు. అలాగే కేంద్రాలలో తాగు నీరు, నీడ తదితర మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్, తాసిల్దార్ సింధు రేణుక ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివ్వాయిపల్లిలో మహిళల భద్రతపై అవగాహన.....

మెదక్/ కొల్చారం ఏప్రిల్ 27(అక్షర కలం):-

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీపీ ఆదేశాల మేరకు మెదక్ భరోసా సెంటర్ బృందం శివ్వాయిపల్లి గ్రామంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు లింగ వివక్షత, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, స్త్రీ వివక్ష, లింగ పక్షపాతం, పితృస్వామ్య వ్యవస్థ వంటి అంశాలపై వివరించారు. మహిళలు, బాలికల హక్కులు, భద్రత, సమానత్వం, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను అరికట్టడం, మహిళలకు గౌరవం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలపై వేధింపులు, అన్యాయం జరిగినప్పుడు వెంటనే పోలీసులను లేదా భరోసా సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, యువత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెదక్‌లో బీఆర్ఎస్‌కు భారీ షాక్..

- కాంగ్రెస్‌లోకి కొట్టాల లలితమ్మ చేరిక సంచలనం.....
- మైనంపల్లి రోహిత్ వ్యూహాలతో కాంగ్రెస్ బలం పెరుగుతోంది.....

మెదక్/ కొల్చారం ఏప్రిల్ 27(అక్షర కలం):-

మెదక్ రాజకీయాల్లో కీలక మలుపు చోటుచేసుకుంది. పట్టణంలోని 3వ వార్డు కౌన్సిలర్ కొట్టాల. లలితమ్మ విశ్వం కాంగ్రెస్ పార్టీలో చేరడం జిల్లాలో రాజకీయంగా సంచలనంగా మారింది. వరుసగా ఎదురుదెబ్బలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు ఇది భారీ షాక్‌గా భావిస్తున్నారు. సీనియర్ నాయకుడు విశ్వం కూడా కాంగ్రెస్ గూటికి చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. సోమవారం ఆవుసులపల్లిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు, లలితమ్మ-- విశ్వం దంపతులకు కాంగ్రెస్ కండువా



కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆకర్షితులై కౌన్సిలర్లు అభివృద్ధి కోసం పార్టీలో చేరుతున్నారని తెలిపారు. మరోవైపు మైనంపల్లి రోహిత్ తన రాజకీయ వ్యూహాలతో మెదక్‌లో కాంగ్రెస్ బలం క్రమంగా పెంచుతున్నట్లు స్పష్టమవుతోంది. మెదక్ పట్టణంలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న పరిస్థితుల్లో కౌన్సిలర్లు, నాయకులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. గంగాధర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, మాజీ కౌన్సిలర్లు సమీయొద్దీన్, నర్వ లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మహిపాల్, బొజ్జ పవన్, భూపతిరాజ్, చింతల నర్సింలు, రాజు, రమేష్, రాజేష్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి..

- వి హె పి, భజరంగ్‌దల్ నాయకులు
- ప్రధాని, ముఖ్యమంత్రిలకు వినతిపత్రం;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,27)

మరికల్, ఏప్రిల్ 27: దేశవ్యాప్తంగా గోవును (గోమాత) జాతీయ జంతువుగా ప్రకటించాలని కేంద్ర ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, రాష్ట్రపతిలకు మరియు మరికల్ మండల తహసీల్దార్ రామకోటికి వినతిపత్రం అందజేశారు. విశ్వ హిందూ పరిషత్ (విహెప్) ప్రఖండ ప్రబల్ యమ్. అనిల్ కుమార్ రెడ్డి, భజరంగ్‌దల్ జిల్లా గోరక్ష ప్రముఖ్ కుమ్మరి రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గడ్డమీది చెన్నయ్య, రవి గౌడ్, చెన్నకేశవులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విహెప్, భజరంగ్‌దల్ కార్యకర్తలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. గోరక్ష, హిందూ సంస్కృతి పరిరక్షణకు గోమాతకు జాతీయ జంతువు స్థాస్తు మంచి ప్రతీకగా మారుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. దేశ ఐక్యత, సాంస్కృతిక వారసత్వాన్ని బలోపేతం చేయడానికి ఈ డిమాండ్ చేశారు.

## యంనోనిపల్లి గ్రామంలో ఘనంగా బీరప్ప బండారు ఉత్సవం

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,27)

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం యంనోనిపల్లి గ్రామంలో సోమవారం బీరప్ప బండారు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్థలంలో బీరప్ప స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఐదేళ్లకొకసారి నిర్వహించే ఉత్సవాలలో భారీ మొత్తంలో ప్రజలు హాజరయ్యారు. అనంతరం బీరప్ప స్వామికి గొర్రె, మేకపోతులు బలిచ్చారు. అనంతరం గోటూరు బన్నేనోళ్ల 33 కుటుంబాల కుర్వ కులస్తులపై బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు బండారును



వారిపై చల్లారు. అనంతరం అతిథులకు వారి వారి ఇంటి వద్ద భోజనాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయ నాగేష్, ఉప సర్పంచ్ సిద్దప్ప, మాజీ సర్పంచ్ భారతి సచిన్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాస్ ముదిరాజ్, రాజు, బీరప్ప, మల్లికార్జున్, పూజారి మల్లప్ప, రాజు, ఎల్లప్ప, చిన్న రాజప్ప, కాశీనాథ్ రెడ్డి, కుర్మయ్య, అశోక్, శ్రీనివాస్, రాముల పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955